



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 154 | ది.20-8-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అన్నా క్యాంటీన్ కు శిష్టా లోహిత్ రూ.కోటి విరాళం



**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న కార్యక్రమాలతో ప్రేరణ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోషిత్ అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయలు విరాళం అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ కు ఈ మేరకు రూ. కోటి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ శిష్టా లోహిత్ ను అభినందించారు. లోహిత్ ఇప్పటికే కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు.

# నూతన పారిశ్రామిక విధానంతో పారిశ్రామిక ప్రగతికి పెద్ద పీట

- విజన్ 2047 తో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు
- శ్రీసిటీలో వివిధ పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు, భూమిపూజ
- 3683 కోట్ల పెట్టుబడితో 15280 మందికి ఉపాధి
- శ్రీసిటీ ప్రగతి ఉత్సవాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు








(మద్దు బాలు)

**తిరుపతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పెట్టుబడులు, భారీ ఉపాధి లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానంతో రాష్టంలో పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీట వేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం శ్రీసిటీ ప్రగతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్థానిక బిజినెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో సుమారు 1570 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులకు సిద్ధమైన 15 నూతన పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. దీని ద్వారా 8500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుంది. 900 కోట్ల పెట్టుబడితో 2740 మందికి యువతకు ఉపాధి కల్పించనున్న7 పరిశ్రమలకు భూమిపూజ చేశారు. 1213 కోట్ల పెట్టుబడితో 4 వేల మందికి ఉపాధి కల్పించే మరో 5 పరిశ్రమలకు సీఎం సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేపట్టారు. వీటితో పాటు శ్రీసిటీలో నూతనంగా నిర్మించిన ఫైర్ స్టేషన్ సముదాయానికి ప్రారంభోత్సవం, అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ పరిశ్రమల సీఈఓ ల రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం మాట్లాడుతూ, విజన్ 2024 తో ముందుకు వెళుతున్న భారత్ లో పెట్టుబడులు పెట్టేందుకు కొత్త ఆవిష్కరణలు, భారీ పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. భారత్ లో పెట్టుబడులకు అనేక భౌగోళిక, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీట వేసేలా ఆంధ్ర రాష్ట్రంలో సరికొత్త పారిశ్రామిక విధానం మరో 20 రోజుల్లో అమలులోకి రానుందని చెప్పారు. ఏఐ సాంకేతికత, సోలార్ విద్యుత్, విద్యుత్ వాహనాల విషయంలో అధిక ప్రాధాన్యత పెడతామన్నారు. 1000 కిలోమీటర్ల తీర ప్రాంతమున్న ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపార అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, మరిన్ని కొత్త పోర్టులు, విమానాశ్రయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తులు పెంచడం, ఉపాధి పెంచడంపై తమ ప్రాధాన్యతగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని 3.74 కోట్ల పనిచేసే జనాభా మొత్తాన్ని నైపుణ్య మానవ శక్తిగా మార్చాల్సిన అవసరముందని, అందుకోసం నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. గతంలో 'సులభతర వ్యాపారం' ప్రాధాన్యతగా తాను పనిచేశానని, ప్రస్తుతం 'వేగవంత వ్యాపారం', 'లాభసాటి వ్యాపారం' తన ప్రాధాన్యతగా పెర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధిని అన్ని విధాలా వేగంగా ముందుకు తీసుకెళ్లడమే దీని లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులను ఆకర్షించే నెంబర్ 1 వ్యాపార కేంద్రంగా ఏపీ మారుతుందని స్పష్టం చేశారు. 30 దేశాలకు చెందిన 220 పరిశ్రమలతో టాప్ బ్రాండ్ల ఉత్పత్తులకు నిలయంగా మారిన శ్రీసిటీ, అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా ముఖ్యమంత్రి ప్రశంసించారు. అందరు మెచ్చే వ్యాపార కేంద్రం శ్రీసిటీ అని పేర్కొన్నారు. ఇందుకు శ్రీసిటీ చైర్మన్, ఎండీల కృషిని అభినందించారు. శ్రీసిటీకి మంచి స్థల ప్రయోజనం ఉందన్నారు. శ్రీసిటీ కేంద్రంగా చెన్నై, నెల్లూరు (కృష్ణపట్నం), తిరుపతిని కలుపుతూ 'ట్రై – సిటీ' పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. శ్రీసిటీలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు వుండదని, గంజాయి రౌడీయిజం లాంటి అంశాలను తాను ఏ మాత్రం ఉపేక్షించానన్నారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖా మంత్రి టిజె భరత్, హెూం మంత్రి వంగలపూడి అనిత, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం :** శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఉదయం 12 గంటలకు శ్రీసిటీ హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి బిజినెస్ సెంటర్ చేరుకున్న సీఎం కు పూర్ణకుంభం, మేళతాళాలతో ఆహ్వానం పలికారు. పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్, చెరుకూరి శ్రీధర్ డైరెక్టర్ ఇండస్ట్రీస్,ఏపిఐఐసి విసి, ఎండి అభిషిక్త కిషోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం, వెలగపల్లి వరప్రసాద్, హేమలత, ఎస్ సి వి నాయుడు, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన చిన్నారులు

- శస్త్రచికిత్సలు చేయించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారుల కుటుంబ సభ్యులు



**హైదరాబాద్,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** వినికిడి సమస్యతో బాధపడుతూ ప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం రాఖీలు కట్టి తమ అభిమానం చాటుకున్నారు. వినికిడి సమస్య ఉన్న అయిదేళ్లలోపు పిల్లలకు సర్జరీలు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు. దీంతో హైదరాబాద్ కోటిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో cochlear Implant సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరగుతున్నాయి. ఖరీదైన వినికిడి యంత్రాలు, సర్జరీలు చేయించుకు న్నవారికి ఎల్‌వోసీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలిస్తోంది. చికిత్సల అనంతరం ఉచితంగా వినికిడి యంత్రాలతో పాటు ఏడాది పాటు AVT( Auditions Verbal Therapy) అందిస్తారు.

# మమ్మల్ని ఓటర్లుగా కాక... మనుషులు గా గుర్తించండి...!

## అభివృద్ధికి ఆమడ దూరంలో గడ్డమణుగు లోయ గ్రామం

- దాహం కేకలు పెడుతున్న లోయ గ్రామ ప్రజలు
- పారిశుధ్యం అస్తవ్యస్తం
- వెలగని వీధి దీపాలు
- అంధకారంలో లోయ గ్రామ ప్రజలు
- ప్రభుత్వాలు మారుతున్నా....మారని లోయ గ్రామ ప్రజల బ్రతుకులు
- భారంగా మారిన పిల్లల చదువులు
- నిద్రపోతున్న అధికార యంత్రాంగం













> పొట్ట చేత పట్టుకొని 30 ఏళ్ల క్రితం ఒరిస్సా రాష్ట్రం నుంచి వలస వచ్చిన కార్మికుల బ్రతుకులు దుర్భరంగా మారాయి.మమ్మల్ని ఓటర్లుగా కాకుండా మనుషులుగా గుర్తించాలని వీరు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా...మా బ్రతుకులు మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐదేళ్లకు ఒకసారి ఓట్ల కోసం రాజకీయ పార్టీల నాయకు లు మా గుడిసెలు సందర్శించి మీకు అది చేస్తాం.....ఇది చేస్తాం.... మీ బతుకులు మారుస్తాం....అని కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన తరు వాత ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటున్నారు.తాము ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న గడ్డమణుగు లోయ గ్రామంలోని మాస్టర్, గాంధీ క్యాంపులలో కనీస మౌలిక సదుపాయా లు కల్పించపోవడంతో అనేక ఇబ్బందు లు పడుతున్నామని గగ్గోలు పెడుతు న్నారు.రోజువారి కూలి పనులు చేసుకొని బ్రతుకుతున్నామని,మా పిల్లలు చదువుకోవడానికి ఇక్కడ ప్రభుత్వం పాఠశాల కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కన్నీరు పెడుతున్నారు.ఎందుకు మాపై ఇంత వివక్షత చూపుతున్నారని లోయ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు...



**జి.కొండూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామ శివారు లోయ గ్రామంలోని మాస్టర్, గాంధీ క్యాంపులలో నివాసముంటున్న ప్రజలు కనీస మౌలిక సదుపా యాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారు.ఈ లోయ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పడం ఏమాత్రం అతిశక్తి కాదు.30 ఏళ్ల నుంచి ఉంటున్న ఇక్కడి ప్రజలకు కనీసం త్రాగేందుకు మంచినీరు లేదు.మాస్టర్ క్యాంపు లో 34కుటుంబాలకు సంబందించి 127 మంది జనాభా ఉండగా వీరిలో 50 మందికి ఓట్లు ఉన్నాయి.పక్కనే ఉన్న గాంధీ క్యాంపులోనూ 34 కుటుంబాలకు సంబందించి143 మంది జనాభా ఉండ గా వీరిలో 49 మందికి ఓట్లు ఉన్నాయి. గతంలో ఇక్కడ కొంతమందికి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగింది.ఆ స్థలాల్లో లబ్ధిదారులు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు.ఇక్కడ చాలా మందికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఉన్నప్పటికీ వీరికి ప్రభుత్వ పథకాలు అందడంలేదు.కనీసం వీరిని పట్టించుకునే నాధులే లేరు.

**దాహం కేకలు పెడుతున్న లోయ గ్రామ ప్రజలు:** ఇక్కడ ప్రజలు దాహం కేకలు పెడుతున్నారు.గడ్డమణుగు గ్రామ పంచాయితీ పరిధిలోని లోయ గ్రామం లో నివసిస్తున్న 270మంది ప్రజలకు మంచినీటి సరఫరా లేదు.నిత్యవసరాల కు వాడుకునే నీరు కూడా కలుషితమయ్యాయి.పచ్చరంగులో ఉన్న నీటిలో ఒకరోజు గడిస్తే పురుగులు తేలియాడు తున్నాయి.గత్యంతరం లేక ఆ నీటితో స్నానం చేస్తే దురదలు వస్తున్నాయని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.

**కూలి డబ్బుల్లో సగం మంచినీళ్లు కొంటానికే సరిపోతున్నాయి :** గడ్డమణుగు నుంచి ఆర్ ఒ ప్లాంట్ వాళ్ళు ఒక వ్యానులో పెద్దపెద్ద వాటర్ ట్యాంక్ లలో మంచి నీళ్లు తెచ్చి అమ్ముతుంటారని 20 లీటర్ల టిన్ రూ.20 లు,డ్రమ్ము అయితే రూ.200 లు పెట్టి కొనాల్సి వస్తుందని, మంచినీళ్లు కొనుగోలు భారంగా మారిందని అంటు న్నారు.

**పారిశుధ్యం అస్తవ్యస్తం:** ఈ రెండు క్యాంపులలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. వీరు నివాసం ఉంటున్న ప్రాంతంలో దోమల మందు పిచికారి చేయడం కానీ, బ్లీచింగ్ చల్లించడం గాని చేయడంలేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు.వైద్య సదుపాయం అందుబాటులో లేదు. కొంతమంది చిన్నారులు జ్వరాలతో మూలుగుతున్నారు.

**వెలగని వీధి దీపాలు...అధికంగా వస్తున్న కరెంట్ బిల్లులు :** వీధి లైట్లు వెలగకపోవడంతో ఇక్కడి ప్రజలు అంధకారంలో జీవిస్తున్నారు. కొన్ని స్తంభాలకైతే వీధి లైట్లు లేవు. పంచాయితీ అధికారులు చొరవ తీసుకొని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.విచిత్రం ఏమిటంటే ఇక్కడ పూరి గుడిసెలకు కూడా కరెంట్ బిల్లులు మోత మోగుతు న్నాయి.ఎరియర్స్ పేరుతో పేద ప్రజల నుంచి ఏపిసిపిడిసిఎల్ వారు అధిక బిల్లులు వాసులు చేస్తున్నారు.ఒక పూరి గుడిసె కు రూ.1000 నుంచి రూ.1500 వరకు కరెంట్ బిల్లు రావడం విశేషం.

**భారంగా మారిన పిల్లల చదువులు :** లోయ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో పిల్లల చదువులు భారంగా భారంగా ఉండనీ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మాస్టర్ క్యాంపు లో 23 మంది,గాంధీ క్యాంపులో 19 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే 4సంవత్సరాలు క్రితం వరకు ప్రభుత్వం ఒక వాలంటీర్ ను పెట్టి ఎన్ ఆర్ ఎస్ టి సెంటర్ నడిపింది.పిల్లల కోసం నిర్మించిన షెడ్డు కూలిపోవడంతో నాలుగేళ్ళ నుంచి పిల్లలు చదువుకు దూరమయ్యారు.చేసేది లేక కొంతమంది తల్లిదండ్రులు కూలికి వెళ్లగా వచ్చిన సొమ్ములో ఆటో చార్జీ లకు రూ.1500 లు వెచ్చించి తమపిల్లలను గడ్డమణుగు ఎంపిపి, పినపాక ఎంపియుపి పాఠశాల లకు పంపిస్తున్నారు.సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ నుంచి పిల్లలకు ట్రావెలింగ్ ఎలవెన్స్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష వైఖరి వల్ల తల్లిదండ్రు లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఆటో చార్జీ లు ఇచ్చే స్తొమత లేక కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల ను బడి మాన్పించి ఇంటి వద్దే ఉంచుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మౌలిక సదుపాయాలు మంచినీరు, కరెంటు, పాఠశాల ఏర్పాటు చేయాలని లోయ గ్రామంలో ప్రజలకు కోరుతున్నారు.




# వరల్డ్ ఫోటోగ్రఫీ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు

- కెమేరా చేతపట్టి స్వయంగా ఫోటో జర్నలిస్టును ఫోటోలు తీసిన సీఎం



**గుంటూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సిఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరాను తీసుకుని స్వయంగా సిఎం ఫోటోలు క్లిక్ మనిపి ంచారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేదల కల్పతరువు ఐవీఎం ఫౌండేషన్..

- 48లక్షల విలువైన స్కాలర్ షిప్ లు, ల్యాప్ టాప్ లు విద్యార్థులకు పంపిణీ.
- డాక్టర్ వేములపల్లి సురేష్-రోజా దంపతుల సేవలు అజరామరం
- అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఆర్తజనుల కన్నీళ్లు తుడవటమే తన జీవిత ధ్యేయంగా సమాజ సేవ చేస్తున్న ఐవీఎం సురేష్ ధన్యజీవి అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం హెూంలో ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతుల ఆధ్వర్యంలో రూ.48లక్షలు వ్యయంతో 233 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్, బీ.టెక్ విద్యార్థులకు లాప్ టాప్స్ పంపిణీ, స్కూల్, కాలేజ్ విద్యార్థులకు ఫీజులు సహాయంగా అందించే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దశాబ్దాలుగా విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ ఐవీఎం అన్నారు. అనాధలకు, పేదలకు కల్పతరువుగా ఐవీఎం సంస్థ నిలుస్తోందన్నారు. పేద విద్యార్థులకు విద్య, వైద్యంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారన్నారు. అనాధలను కన్నబిడ్డలతో సమానంగా చూసుకుంటూ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న తీరు ప్రశంసనీయమన్నారు. అన్ని వర్గాల వారికి సహాయం అందిస్తున్న డాక్టర్ సురేష్ కరోనా సమయంలో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది పేద కుటుంబాలకు, ఫ్రంట్ లైన్ వారియర్లకు సహాయం చేశారన్నారు. ఐవీఎం సహాయంతో చదువుకుంటున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా విస్తృత సమాజ సేవ చేస్తున్న ఐవీఎం సురేష్ మరెన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనాధ, పేద విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్దుతున్న డాక్టర్ సురేష్ స్ఫూర్తిదాయక సామాజిక సేవలు చేస్తున్నారన్నారు. ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ 23 సంవత్సరాల నుండి తమ హెూమ్ ద్వారా వందలాది మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్లు అయ్యారన్నారు. ప్రతి నెల 94 మంది పేద వృద్ధులకు, వితంతువులకు వస్త్రదానం, నెలవారీ సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా మరెన్నో సేవలు సమాజం అవసరాలు గుర్తించి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ పేద విద్యార్థులకు ఐవీఎం స్కాలర్ షిప్స్, లాప్ టాప్స్ అందచేశారు. కార్యక్రమంలో కాకినాడ ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఎన్.ఎస్.వీ.కే.దుర్గారావు, ఐవీఎం బోర్డు సభ్యులు ఎన్.ఫణి, జీ.ప్రసాద్, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రప్రసాద్, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ప్రముఖులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**20-8-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : బ.పాడ్యమి రా. 8.33 వరకు

నక్షత్రం : శతభిషం రా. 3.10 వరకు

వర్జ్యం : ప.12.11 నుండి 1.37 వరకు

దుర్ముహూర్తం : ప.8.19 నుండి 9.09 వరకు రా. 10.58 - 11.48

రాహుకాలం : ప.3.15 నుండి 4.49 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.48కి

సూర్యాస్తమయం : 6.24కి


వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661

● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఇతరులకు సహాయం చేయడం వల్ల ఈరోజు మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఇంట్లోని పెద్దల ఆశీస్సులు ఈరోజు మీకు స్ఫూర్తినిస్తాయి. సాయంత్రం, కుటుంబసభ్యుల అనారోగ్యం కారణంగా మీరు కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడుపుతారు. మీరు కొన్ని శుభవార్తలను కూడా వింటారు. ప్రభుత్వ ఉద్యోగాలతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈరోజు ఆర్థికంగా ప్రయోజనం పొందొచ్చు. మీ ఆర్థిక స్థితి బలంగా ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో ఉన్నతాధికారుల నుండి ఆశీస్సులు పొందుతారు. ఈ కారణంగా మీరు పదోన్నతి పొందొచ్చు. మీ బిజీ షెడ్యూల్ మధ్య కూడా, మీ ప్రేమ జీవితానికి సమయాన్ని వెతకగలుగుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో మంచి ఫలితాలను సొందుతారు. మీకు రావాల్సిన బకాయిలను తిరిగి పొందుతారు. ఈరోజు మీరు బయటి ఆహారానికి దూరంగా ఉండాలి. లేకపోతే పరిస్థితులు మరింత దిగజారొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రారంభంలో కొన్ని ముఖ్యమైన పనుల కోసం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కుటుంబ సభ్యులు లేదా సీనియర్ వ్యక్తి నుండి వచ్చే మార్గదర్శకత్వం వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది. మీరు సంతృప్తికరమైన లాభాలను పొందుతారు. ఈరోజు మీరు వృద్ధులకు సేవ చేయడానికి, శుభకార్యాలకు కూడా డబ్బు ఖర్చు చేస్తారు. మీరు వైవాహిక జీవితంలో ఆహ్లాదకరమైన పరిస్థితిని పొందుతారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు విద్యా, పోటీ రంగంలో విశేష విజయాలు సాధించే అవకాశాలు ఉన్నాయి. ఈరోజు మీ జీవిత భాగస్వామి నుండి తగిన మద్దతు, సాంగత్యం పొందుతారు. వ్యాపారంలో అధిక హడావుడి కారణంగా వాతావరణం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక రంగంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. మీ స్నేహితుల సంఖ్య పెరుగుతుంది. ఉద్యోగులకు కార్యాలయంలో కొన్ని పాత విషయాలపై సహోద్యోగులతో విభేదాలు పెరుగుతాయి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రాపంచిక సుఖాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. వ్యాపారస్తులకు ఆర్థిక రంగం బలంగా ఉంటుంది. ఈరోజు, ఉద్యోగి లేదా బంధువు కారణంగా కొంత ఉద్రిక్తత పెరగొచ్చు. మీ మాటలను నియంత్రించాల్సి ఉంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజికంగా చాలా తెలివైన నిర్ణయాలు తీసుకుంటారు. అయితే మీ తల్లి ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి. మతపరమైన ప్రదేశాలకు ప్రయాణించే అంశం సాయంత్రం ప్రబలంగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితుల నుండి కొంత నిరాశను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులపై ఈరోజు బాధ్యతల భారం పెరగొచ్చు. వ్యాపార రంగంలో అనుకూలమైన లాభాలు పొందడం ఆనందంగా ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కోరుకున్న విజయాన్ని సాధించొచ్చు. ఈరోజు మీరు పనులన్నీ పూర్తి చేస్తారు. మీ కొత్త పనిలో మీ తల్లిదండ్రుల సలహా మీకు ఉపయోగపడుతుంది. ఈరోజు మీ సమీప, దూర ప్రయాణాలు కూడా పూర్తవుతాయి.

# పవర్ లిఫ్టింగ్ పోటీలకు సహకారం అందిస్తా...

● మెట్రోకెమ్ అధినేత ఎన్ వి రావు



**అమలాపురం,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : అమలాపురం పట్టణంలో సెప్టెంబరు నెలలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తమ మెట్రో కెమ్ తరుపున స్పాన్సర్షిప్ గా వ్యవహారిస్తానని ఆసంస్థ అధినేత నందెపు వెంకటేశ్వర రావు ( బాలాజీ ) హామీ ఇచ్చారు. అమలాపురంలో గల తన స్వగృహంలో తనను కలసిన కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులకు ఈ మేరకు హామీ అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు. చిన్ననాటి స్నేహితుడు ఎనుమల పద్మారాజు గుర్చి ఆరా తీయగా మీ పక్కన కూర్చున్న వ్యక్తి ఆయనే అనడంతో సంభ్రమాశ్చర్యాలు వ్యక్తం చేశారు. మర్యాద పూర్వకంగా కలసిన వారిలో కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు, సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్న నాయుడు,పిఈటి బుజ్జి,ఎం.వి. సముద్రం,సిహెచ్ .రాజబాబు, ఎం.వీరేంద్ర, బి.యశ్వంత్ పి.వందన,కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తదితరులు వున్నారు.

# డా.తురాగా కు పురస్కారం...



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : ఎస్వీ రంగారావు కళా స్రవంతి పదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా దంటు కళాక్షేత్రంలో జరిగాయి. రంగస్థల నటులు, రిటైర్డ్ పోస్టు మాస్టారు డా. తురగా సూర్యారావు ఎస్.వి.రంగారావు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు కార్యకర్తలు చేతులు మీదుగా సన్మానం చేశారు పలువురు ప్రముఖులు అభిమానుల పాల్గొన్నారు.

# రూ.10.50 లక్షలతో నిర్మించిన డబ్ల్యూఎంపిఎంఎసిఎస్ భవనం ఇదే..!



**మైలవరం,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : మండలంలోని పొందుగల గ్రామ శివారు అనంతవరం గ్రామంలో వివిధ నిధుల నుంచి ది.అనంతవరం మహిళ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం నూతన భవనం నిర్మించారు. రూ. 10.50 లక్షల నిధులు వెచ్చించి రెండు గదులు నిర్మించారు. ఈ భావన నిర్మాణానికి విజయవాడ మాజీ ఎంపి (కేశినేని నాని) నిధులు రూ. 3.75 లక్షలు, కృష్ణా మిల్క్ యూనియన్ నుంచి రూ. 50 వేలు, పాల ఉత్పత్తి దారుల సంఘం నిధులు రూ. 4.25లక్షలు,బొందలపాటి శ్రీలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు సుధాకర్ విరాళంగా అందజేసిన రూ. 2లక్షలు వెరసి మొత్తం రూ. 10.50 లక్షలు ఖర్చు చేసినట్లు కృష్ణ మిల్క్ యూనియన్ మైలవరం క్లస్టర్ మేనేజర్ తెలియజేశారు. ఈ నూతన భవనాన్ని సోమవారం స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ప్రారంభించారు.


**CHAITANYA COLLEGE**

Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38

Ph : 040-23734825

Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)

ONE SITTING (for Discontinued)

B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)

Director & Correspondent

**B.V. TRINADH**

MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

**సాయి**

కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహాబిలిటేషన్

B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory) B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M

రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493

www.saiedugroup.com

ప్రొ॥ జి.రాంబాబు సెల్ 991228666 9010033294

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్

ఇన్సూరెన్స్ ఏజెంట్

LIC భారతీయ జీవన బీమా నిగమ LIFE INSURANCE CORPORATION OF INDIA

వసంత పంచమి శుభాకాంక్షలు Maha Shivratri

ఇల్లు, స్థలాలు,పొలాలు అమ్మదలచిన,కొనదలచినచో మరియు

మీ జీవిత భద్రత కోసం లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

**ఎం.బి. పెయింట్స్**

MALLAIAH BROTHERS 60

హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.

తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్

మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388

**విజయ మిల్క్ పార్లర్**

కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1

VIJAYA Simply the Best

మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.

డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

**SHREE YADAV & CO.,**

EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS

Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G, M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)

MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)

#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050

**దివ్యసాయి ఎలక్ట్రికల్స్ DIVYASAI ELECTRICALS**

WHOLESALE & RETAIL ELECTRICAL GOODS

Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001

VIHAN GM legrand FINECAB


# కైలాసపట్నం ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఓ అనాథాశ్రమంలో కలుషితాహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. విద్యార్థుల మృతికి కారణమైన వారిని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. అనధికార హాస్టల్ ను మూసివేయాలని ఆదేశించారు.


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# 'ఎస్ఐ కోదండపాణి' సూపర్‌హిట్ ఖాయం - మక్కా శ్రీను








**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : హీరోగా మక్కా శ్రీను, హీరోయిన్‌గా సుచిత్ర రాథోడ్ నూతన పరిచయంతో నిర్మితమైన సినిమా 'ఎస్ఐ కోదండపాణి'. ఈ సినిమా శ్రీ సాయి హనుమాన్ మూవీ పతకాంపై మక్కా శ్రీదేవి నిర్మిస్తున్నారు. దిల్ రమేష్, ఏజీఎం శ్రీనివాస్, సూరినాయుడు, టిక్ టాక్ సూరిబాబు, స్వర్ణ (జూనియర్ తెలంగాణా శకుంతల), షరీఫ్, నాగు, రమేష్, మణికంఠ, నందిని, దివ్య, అనూష, నాగేంద్ర రెంటాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సెన్సార్ పూర్తిచేసుకున్న ఈ సినిమా ఆగస్టు 30న విడుదలకు సిద్ధమైంది. నూతన దర్శకుడు రెంటాల నాగేంద్ర ఈ సినిమా ను తెరకెక్కించారు. సినిమాటోగ్రఫీ సబరి, సంగీతం సాల్మన్, ఫైట్స్ కోడి రాము, అభి, ఆర్ట్ డైరెక్టర్ రమేష్, ఎడిటర్ ఉదరుగా వ్యవహరిస్తున్నారు. హీరో, హీరోయిన్లు మక్కా శ్రీను, సుచిత్ర రాథోడ్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయాలను ఎదిరించే పోలీసు పాత్రలో తాను ఎంతో కష్టపడి నటించానన్నారు. సినిమాలో విషయం ఉంటే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు. తమతోపాటుగా మిగతా తారాగణం అంతా ఎంతో చక్కగా నటించారన్నారు. పోలీసు కథాంశంగా కొన్ని యదార్ధ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తీశామన్నారు. ముగ్గురు స్నేహితులు తమకు సంబంధంలేని హత్య కేసులో ఇరుక్కుని మళ్లీ ఎలా బయటపడ్డారనే ఇతివృత్తంగా కథ ఆద్యంతం సస్పెన్స్ థ్రిల్లర్‌గా కొనసాగుతుందన్నారు. దర్శకత్వం రెంటా నాగేంద్ర వహించారు. కెమెరా సబరి, సంగీతం సాల్మన్‌రాజు, ఫైట్స్ కోడి రాము, అభి, ఆర్ట్ డైరెక్టర్ రమేష్ ఎడిటర్‌గా ఉదరు వ్యవహరించారు. 150 థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. తమ సినిమా ఖచ్చితంగా సూపర్‌హిట్‌మూవీగా నిలుస్తుందని చిత్రబృందం వెల్లడించింది. మీడియతో మాట్లాడుతూ క్లాస్, మాస్ ఎలిమెంట్లతో తెరకెక్కించాం. ప్రస్తుతం రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించటం లేదు. సరికొత్త కథలనే ఇష్టపడుతున్నా రు. కొత్తగానూ...కొత్తకథనంతో తీస్తేనే అన్ని తరగతుల ప్రేక్షకులు ఆదరిస్తారు. అందుకే ఎస్ఐ కోదండపాణి సినిమాను సరికొత్తగా తెరకెక్కించాం. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుంది. ఆద్యంతం భావోద్వేగానికి గురిచేస్తుంది. క్లాస్,మాస్ ఎమోషనల్ తోపాటుగా కామెడీ సన్నివేశాలు సగటు ప్రేక్షకుడు హాయిగా నవ్వుకునే విధంగా ఉంటాయి. సినిమా చూసి బయటకు వచ్చే ప్రేక్షకులంతా చాలా మంచి సినిమా చూశామనే భావనతో ఉంటారు' అని హీరో మక్కా శ్రీను వెల్లడించారు.

# డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి దుర్గేష్



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ)** : పేదలకు అవసరమైన వైద్య సేవలను అందుబాటు ధరల్లోని చేయాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కాకినాడ భానుగుడి సెంటర్లో సోమవారం డాక్టర్ అగర్వాల్ ఐ కంటి ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ చాలా మందికి కరోనా మహమ్మారి వల్ల కంటిపై ప్రభావం చూపిందన్నారు. అందువల్ల కంటికి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వీడి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 10 దేశాల్లో 200 బ్రాంచిలు అగర్వాల్ కంటి ఆసుపత్రిలను ఏర్పాటు చేసి మన్ననలను పొందడం చాలా సాహసమని ప్రశంసించారు. ఏపీలో మరిన్ని బ్రాంచిలు విస్తరించాలని మంత్రి దుర్గేష్ ఆశాభావం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండేలా ఆరోగ్యశ్రీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని దానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వనమాడి చెప్పారు. అనంతరం మంత్రి దుర్గేష్ కు ఆసుపత్రి సీఈవో రాహుల్ అగర్వాల్ చిరు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు జేమ్స్ సుబ్రత్ కుమార్ ఆడమ్స్, కే.శ్రీనివాసరావు,మహమ్మద్ అజార్, అజీమునిషా మహమ్మద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వర్క్ అడ్జెస్ట్మెంట్ కౌన్సిలింగ్ బహిష్కరణ



**వీరులపాడు, ఆగష్టు 19 (వార్తాప్రభ)** : మండలంలో కేంద్రంలో మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టి కౌన్సిలింగ్ ను బహిష్కరించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ 117 జీవోను రద్దు చేయాలని, బదిలీ ప్రక్రియ ఉపాధ్యాయులను మండల స్థాయిలోనే సర్దుబాటు చేయాలని, ఒకటి నుంచి 8 వ తరగతి ఉన్న యూపీ పాఠశాలలో 98 కంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఐదు పోస్టులు కేటాయించాలన్నారు. సింగిల్ పోస్ట్ ఉన్న పాఠశాలకు విద్యార్థులు సంఖ్య సంబంధం లేకుండా రెండో టీచర్ పోస్టింగ్ కేటాయించాలన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రస్తుతం పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యధావిధిగా కొనసాగించాలనీ, ఎం టి ఎస్ ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కే కెనాటి పాల్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు హరిప్రసాద్ మరియు ఇతర సంఘాల నాయకులు బి సుబ్బారావు, ఎస్ సోహిల్, వి లీలా ప్రసాద్, ఎస్ నాగేశ్వరరావు గుప్తా, అజీర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను సొంత ఖర్చుతో పరిష్కరించిన కాంగ్రెస్ నేత బాలింగ్ గౌతమ్ గౌడ్




**శేరిలింగంపల్లి,ఆగస్టు 19 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ 109 డివిజన్ లో గల అంబేద్కర్ నగర్ స్మశాన వాటికలో నెలోకొన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ పరిష్కరించారు. గత కొంత కాలంగా వర్షాల వల్ల స్మశాన వాటికలో పెద్ద ఎత్తున చెత్త మరియు గుంతలు గ ఏర్పడి,సందర్భాల్లో బట్టి ఎవరైనా అటు వైపు వెళ్ళలంటేనే ఇబ్బందికరంగా ఉంది అంటూ అంబేద్కనగర్ స్థానికులు గౌ బాలింగ్ గౌతమ్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళగా అయిన వెంటనే తమ సొంత ఖర్చులతో గత రెండు రోజులుగా అక్కడ అన్న ప్రాంతాన్ని ఒకే లెవెల్ గ జేసిపి సహాయం తో పేరుకపోయిన చెత్త అంత తొలగించి ప్రజా అవసరాలకి అనుగుణంగా మార్పులు చేయండం జరిగింది ఇదే విషయం ఏ కాక తమ ప్రాంతం లో నెలకొన్న ఎలాంటి సమస్య అయిన తమ దృష్టికి తీసుకు రావాలని అట్టి సమస్యలకి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని చెప్పారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ కో- ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్టు 19 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీష్ అరోరా మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కెపిహెచ్బి లో గల ఆఫీస్ వద్ద కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివానంద రేహబిలేషన్ సెంటర్ లో పేషెంట్ లందరికీ పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ సెంటర్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ ,మురళి, శరత్, శ్యామ్ , శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి,సత్య ప్రకాష్, చిన్న ప్రకాష్, నాగేశ్వరావు, వంశీ, లక్ష్మణ్ ,పాతూరు గోపి, రాజేష్ ,సాయి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, పృథ్వీరాజ్ , రమేష్ చౌదరి,రావెల్, మోజేష్, దినేష్ ,ప్రభాకర్ , వెంకటరెడ్డి, నాని, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## అక్కచెల్లెల్లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షల తెలిపిన కాంగ్రెస్ నేత శేరీ సతీష్ రెడ్డి




**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం మహిళలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్ళ లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు.. అక్కతమ్ముళ్ల , అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని అన్నారు.అదేవిధంగా పండుగను చక్కటి వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్యన ఆనందంగా సంతోషకరంగా జరుపుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ రావు లకు రాఖీ కట్టిన మహిళలు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (వార్తాప్రభ):** రాఖీ పౌర్ణమి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి రాఖీ కట్టారు. ముందుగా మాధవరం కృష్ణారావు సోదరిమణి రమాదేవి రాఖీ కట్టి సోదరుడిని ఆశీర్వదించారు. అనంతరం రాఖీ పౌర్ణమి వేడుకలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వచ్చిన సోదరీమణులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ కుర్మయ్య నవీన్ రావు తో కలిసి చీరలు కానుకగా అందించారు. సోదర సోదరీమణుల ఆప్యాయతను తెలియచెప్పే పండుగ రాఖీపూర్ణిమనీ ఈ సందర్భంగా ప్రతి ఆడపడుచు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# యజ్ఞోపవీతం పరమం పవిత్రం!!

■ శాస్త్రోక్తంగా నూతన యజ్ఞోపవీత ధారణ ■ రాఘవ ఆచార్యులు, శివాలయ ప్రధాన అర్చకులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శివాలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగాసోమవారం ఏర్పాటైన సామూహిక నూతన యజ్ఞోపవీత ధారణ శాస్త్రోక్తంగా జరిగింది. దాదాపు 50 మంది గృహస్థులు దేవాలయ మహా మండపంలో కూర్చుని నూతన యజ్ఞోపవీత ధారణనిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవ ఆచార్యులు పర్యవేక్షణలో హోమాలను జరిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో కనుల పండగగా ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో గణపతి హోమం నిర్వహించి గాయత్రి మంత్రం జపిస్తూ యజ్ఞోపవీతాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు యజ్ఞోపవీతం ప్రత్యేకతను, విశిష్టతను భక్తులకు తెలియజేశారు. యజ్ఞోపవీతాన్ని వాడుకలో జందెం, జందియం, జంధ్యం అని కూడా అంటారు అని యజ్ఞోపవీతం బ్రాహ్మణకన్య చేత భమిడి ప్రత్తితో వడక బడి బ్రాహ్మణుడి చేత మెలికలు వేయబడుతుంది అని అలాగే జంధ్యం యొక్క ప్రతి విషయానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది అని అన్నారు. కార్యక్రమంలో బండారి రాజమల్లు, దామోదర్, హనుమ రాజమల్లు, వంగ వీరస్వామి, లక్ష్మీపతి, జానకి రాముడు, రాజేశం, నారాయణ, కొమురయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు దొంగల అరెస్ట్!!

■ 24 లక్షల రూపాయల నగదు రికవరీ ■ ప్రత్యేక దర్యాప్తు బృందాలతో దొంగల పట్టివేత

■ ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం



పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి ప్రాంతంలో రోడ్డుపై ఆగి ఉన్న కారు నుంచి 28 లక్షల రూపాయలను బైకుపై వచ్చి దోచుకెళ్లిన పటాలవత్ దాస్ (26), జోగు పోతలు శివ (25), ముప్పూరు రాజు(24), పండగరాజు (22) అనే నలుగురు దొంగలను అత్యంత చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చూపారు సిపి ఎం.శ్రీనివాస్. ఈ మేరకు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో సిపి దొంగల అరెస్టు చూపి రికవరీ సొత్తును మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వివరాలను సిపి వెల్లడించారు. మొత్తం 28 లక్షల రూపాయల నగదును ఎత్తుకెల్లగా దొంగల వద్ద నుంచి 24 లక్షల రూపాయల నగదు రికవరీ చేసినట్లు చెప్పారు. దొంగలను పట్టుకోవడానికి నాలుగు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన బెల్లంపల్లి పోలీసులను అభినందించారు సీపీ.

# అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక పవిత్రమైన రాఖీ పండుగ

### -శాసనసభ్యులు అరికపూడీ గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్ట 19 (వార్తాప్రభ):** మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని( అక్కాతమ్ముళ్ల,అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక) బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) సందర్భంగా మహిళ సోదరీమణులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టడం జరిగినది. ఈ సందర్భంగా వారిద్దరికీ,మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అడపడచులందరికి రాఖీపర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయత ను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు.. అక్కతమ్ముళ్ల,అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా నిలబడుతారనే భరోసా భావన రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు,రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ,భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాఖీ పండుగను విజయవంతంగా,ఆనందముగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రమణి, లక్ష్మీ,రాధాబాయి,పద్మ,శ్రీ జ్యోతి,షేక్ బీబీ,శోభ,లక్ష్మీ దేవి, లలితమ్మ,సుమలత,పద్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ ఐ)ఇన్నోవేషన్ కాంక్లేవ్ లోగో ఆవిష్కరణ

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (వార్తాప్రభ):** అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్నోవేషన్ సమిట్ లోగోను జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జినోసిస్ ఎండి డాక్టర్ వినయ్ కుమార్, చైర్మన్ నాగరాజు ఆదిరెడ్డి, ప్రముఖ ఐటీ నిపుణులు శ్రీనివాస్ గుప్త రవి, రమణ, డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులను తీసుకుని రానుంది. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయి.. రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు విషయంలో పెను మార్పులు రాబోతున్నాయి. ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి హబ్ గా హైదరాబాద్ నగరం మారాలని దుంద్ర కుమారస్వామి ఆకాంక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను సెప్టెంబర్ 5- 6 తేదీలలో హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో షెడ్యూల్ చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ కోసం 200 ఎకరాల స్థలం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజనీ సమర్థవంతంగా వినియోగించుకోవడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది కూడా.. ఈ గ్లోబల్ సమిట్ కు ప్రపంచ దేశాల నుండి ప్రముఖులు రానున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అంతర్జాతీయ స్థాయి సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వకారణంగా ఉందని దుంద్ర కుమారాస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడి ఎదగాలన్న ఆకాంక్షను సీఎం రేవంత్ రెడ్డి బయట పెట్టారు.. ఆయన ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలనే సంకల్ప బలం ప్రశంసనీయం. త్వరలోనే గ్లోబల్ ఏఐ సమిట్ కోసం అధికారిక వెబ్ సైట్ ను ప్రారంభించనున్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

## దహన సంస్కారాలకు 5000రూ ఆర్థిక సహాయం!!

■ అందజేసిన కేకే గ్రూప్స్ సభ్యులు నెలకంటి రాము



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ 30వడివిజన్ పరిధిలో మృతి చెందిన కావటి సంపత్ దహన సంస్కారాలకు ఆ డివిజన్ నాయకులు, కేకే గ్రూప్స్ సభ్యులు నెలకంటి రాము దాత కోట కుమార్ సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డివిజన్ పరిధిలోనే కాకుండా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించే దాత కేకే గ్రూప్స్ అధినేత అని అన్నారు నాయకులు నెలకంటి రాము. సహాయ సేవ కార్యక్రమంలో అభిషేక్, రాజు, శ్రావణ్, శ్యాం, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సువిన్ ఫార్మా కార్మికుల విజయోత్సవ సభలో గంగుల అంజలి యాదవ్




**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (వార్తాప్రభ):** సువిన్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ లో పని చేస్తున్నకార్మికుల హక్కుల కోసం కేకేసీ ఆధ్వర్యంలో జరిగినటువంటిసువిల్ ఫార్మా కార్మికుల విజయోత్సవ సభ ఆదివారం పటాన్ చెరువు లోని పాషా మైలారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినమాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ (యూనియన్ ప్రెసిడెంట్),కేకేసీ తెలంగాణ స్టేట్ చైర్మన్ కౌశల్ సమీర్,కేకేసీ తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూకార్మికులకు హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్న కార్మికుల కోసం, నిరంతరం కార్మికుల హక్కులకు నాడు - నేడు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. మీకు న్యాయం జరిగేంతవరకు కేకేసి ఎల్లప్పుడూ తోడుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేకేసి బృందం టీం సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు, అధికారులతో కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర



**శేరిలింగంపల్లి,ఆగస్టు 19 (వార్తాప్రభ):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర నందు స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్. అనంతరం నెలకొన్న బస్తి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,బస్తీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జి.హెచ్.ఎం.సి ఏ.ఈ ప్రశాంత్ స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తి నాయకులు మునఫ్ ఖాన్,రహీం,హనీఫ్,మహమ్మద్ ఖాజా,షోయబ్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజిరాల పూజ కార్యక్రమం.

**జవహర్ నగర్,ఆగస్టు,19:(వార్తా ప్రభ)** అంబేద్కర్ నగర్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాఖీ పండగ సందర్భంగా గణపతి పూజా, శివాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం జంజీరాల పౌర్ణమిని పురస్కరించుకొని జంజిరాల పూజ మరియు నూతన జంజిరాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మార్గం చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మచ్చ ఏక్ నాథ్, కార్యదర్శి కారంపూడి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు గంగాధర్, గాజుల యాదగిరి, సతీష్, నరేష్, కాళిదాస్, రవి, సతీష్ పెంట, దండే లింగం, బాలరాజ్, భాను కుమార్, పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కోసం.. పడిగాపులు...!

రాష్ట్రంలో రిజర్వేషన్లు డిమాండ్ చేస్తున్న కాపు సామాజిక వర్గం కోసం.. వారికి మేలు చేయడం కోసం 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు సర్కారు కాపు కార్పొరేషన్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారా కాపులకు ఆర్థిక సాయం, రుణాలు, ఇతరత్రా సాయాలు, అదేవిధంగానైపుణ్య శిక్షణ, ఇతర ఉద్యోగా లకు సంబంధించిన శిక్షణ కూడా అందించేవారు. దీనిని తర్వాత..వచ్చిన వైసీపీ సర్కారు కూడా కొనసా గించింది. ఈ కార్పొరేషన్‌లో కీలకమైన చైర్మన్ పదవి కోసం.. ఇప్పుడు నాయకులు పోటీపడుతున్నారు.కూటమి సర్కారు వచ్చి రెండు మాసాలు పూర్తయిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందు కు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ గా కోనసీమకు చెందిన ఆకుల రామకృష్ణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కుటమి ప్రభుత్వం కొలువుతీరి రెండు నెలలు పూర్తి కావడంతో నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారు తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎవరికి వారు తమకున్న పరిచయాలతో పార్టీ అగ్ర నేతలను ప్రసన్న చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో కోస్తా జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలలో కాపుల ప్రభావం అత్యధికంగా ఉండటంతో ఈసారి కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి హాట్ హాట్‌గా మారింది. కోస్తా జిల్లాలకు చెందిన నాయకుడికి ఇవ్వాలని కొందరు భావిస్తున్నారు. కానీ, ఉత్తరాంధ్రకు స్పీకర్, 2 మంత్రి పదవులనే ఇచ్చిన నేపథ్యంలో కాపు కార్పొరేషన్ పదవిని ఇవ్వాలని ఇక్కడ నాయకులు కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేకం గా దృష్టి సారించినట్టు తెలిసింది.కాపు కార్పొరేషన్ చైర్మన్ గా సమర్థత కలిగిన వ్యక్తిని ఎంపిక చేసి, తద్వారా ఆ వర్గాలను సంతృప్తి పరచడంతో పాటు వివిధ రకాల సంక్షేమ సేవా కార్యక్రమాలు అమలు జరపటం ద్వారా కాపు సామా జిక వర్గీయులు ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెంపొందించుకునే విధంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.వీరిలో ఆకుల రామకృష్ణ పేరు తొలి వరుసలో ఉందని తెలిసింది. ఈయన మాజీ స్పీకర్ బాలయోగికి ముఖ్య అనుచరుడిగా పేరున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆకులకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర మంత్రి సుభాష్, రెడ్డి సుబ్రమణ్యం, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రు, నిమ్మకాయల చినరాజప్పలు ఆశీస్సులు మెండుగా ఉండటంతో ఆయనను దాదాపు ఎంపిక చేయొచ్చని తెలుస్తోంది.

## మంచి ప్రవర్తనతో మెలగండి..రౌడీ షీట్ ఎత్తేయించుకోండి

- సమాజంలో గౌరవంగా బతకండి
- కొత్తపేట రౌడీలకు కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు హితవు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో ప్రతి ఆదివారం రౌడీ షీటర్లకి కౌన్సిలింగ్ ఇస్తున్న క్రమంలో కొత్తపేట సి ఐ గా భాద్యతలు చేపట్టిన ఎస్ కొండలరావు కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోఆదివారం ఉదయం సస్పెక్ట్ షీటర్స్ కు,రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చారు.సస్పెక్ట్ షీటర్స్, రౌడీషీటర్స్ సంస్క రణ లో భాగంగా సి.ఐ చిన్నకొండలరావు తొలుత వారందరికీ హితవచనాలు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సస్పెక్ట్ షీటర్స్‌రౌడీ షీటర్స్ మంచి ప్రవర్తన తో ఉంటే వారిపై వున్న షీట్స్ ఎత్తేయడం జరిగితుందన్నారు.తద్వారా సమాజంలో విలువ పెరుగుతుందన్నారు. ఎవరైతే నేరాలు చేయాలి అని భావిస్తారోఅలాంటివారికి కఠినంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. చెడు ప్రవర్తన కలిగి వారి కి కౌన్సిలింగ్ ఇచ్చిమంచి మార్గంలో పెట్టడానికి అవకాశం కలుగుతుంది. అలాగే ఎవరైతే నేరాలుమానేసి వారికి షీట్ తొలగించే కార్యక్రమంలో సహకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రికార్డు లో ఉండి మళ్ళీ యధావిధిగా నేరాలు చేస్తే వారు పై పీడీయాక్ట్ పెట్టి ఉన్నతాధికారులకు నివేదికలు ఇచ్చి నగర బహిష్కరణ కార్యక్రమంచేపడతామని, ఇంకా బహిష్కరణ శిక్ష ఉల్లంఘన చేస్తే అలాంటి వారికి అదనపు శిక్షవిధించి రిమాండ్ కు పంపడం జరుగుతుందన్నారు. అలాగే సత్ప్రవర్తన తో ఉన్నవారికి షీట్స్ తొలగించడానికి తమ సహకారం అందిస్తాం అన్నారు. 172మంది స్పెసిఫిక్ట్ షీటర్స్ రౌడీ షీటర్స్ గాను 100 మంది వరకు వచ్చేరు అని ఆయనతెలిపారు. కొంతమంది కౌన్సిలింగ్ రాకుండా ఇతర ప్రాంతాల్లో తిరుగుతుంటారు.వారి పై ప్రత్యేక నిఘా నిరంతరం పెడతాం అని అన్నారు. ఈ కార్యక్రమం క్రైంకానిస్టేబుల్ సుబ్బారావు, యుగంధర్ ,గోపరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్ట్రాంగ్ వార్నింగ్!!!



**మచిలీపట్నం ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించారు. మీకోసం కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డిఓ వాణి పాల్గొన్నారు. కలెక్టర్ హాజరు కాకపోవటంతో జాయింట్ కలెక్టర్ అధికారుల తో అర్జీల గురించి చర్చిస్తున్న తరుణంలో కొంతమంది అధికారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ కనిపించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఫోన్లు మాట్లాడే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ లో మాట్లాడుకునే అధికారులందరూ బయటకు వెళ్లండి అని సున్నితంగా హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో అధికారులను ముఖ్యమైన అర్జీల పరిష్కారం కోసం ఇతర అధికారులతో చర్చించే సమయంలో ఫోన్ వచ్చిన వాళ్ళు బయటికి వెళ్లి మాట్లాడుకోండి అంటూ భీకర వాయిస్ తో ఒకంత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎంతో విలువైన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

# నగరం లో ముసుగు దొంగలు హల్చల్!!!



## ఎన్నారై ఇంట్లో చోరీ!!!

**మచిలీపట్నం ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంకు కూత వేటు దూరంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇంటిలో చోరీ, ముఖానికి ముసుకు వేసుకొని దొంగతనానికి పాల్పడుతున్న ముఠా ఒకటి నగరంలో మరొక దొంగతనానికి పాల్పడ్డారు. మచిలీపట్నం సోమవారం సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడటం సంచలన రేకెత్తించింది. మూడు రోజుల క్రితం దొంగతనం జరిగిన నిన్నటి వరకు బయటపడని వైనం సేకరించిన వివరాలు ప్రకారం ఎస్ వి వి సత్యానందం నోబుల్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు ఇతర దేశాల్లో నివాసం ఉ ంటున్నారు. రిటైర్డ్ సత్యానంద్ ఇంట్లో తన కుమార్తె సూర్యకుమారి నివాసం ఉంటున్నారు. ఇటీవల కాలంలో సూర్యకుమారి భర్త అనారోగ్యంగా ఉండటంతో మూడు రోజుల క్రితం హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రి నుండి మచిలీపట్నం తన ఇంటికి వచ్చి చూసుకోగా తలుపులకు వేసిన తాళాలు పగలకొట్టి ఉండటం ఇంటిలోని వస్తువులు చిందర వందరగా పడి ఉండటం, బీరువా



తలుపులు బద్దలు కొట్టి ఉండటంతో ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇంట్లో ఎవరు లేని సమయంలో రేక్కీ నిర్వహించిన దొంగలు ముఖానికి మాస్క్ ధరించి దొంగతనానికి పాల్పడ్డారని సదరు దొంగతనంకు పాల్పడిన ముగ్గురు వ్యక్తుల దృశ్యాలు ఇంటిలోనే ఉన్న సీసీ కెమెరాలు రికార్డు అయిందని తెలిపారు. ఇంటిలో దొంగతనానికి పాల్పడిన బంగారం, వెండి, వస్తువుల విలువ సుమారు మూడు లక్షల ఉంటుందని కొంత మొత్తంలో నగదు ఉందని ఇంటి యజమాని తెలిపారు.మచిలీపట్నం పోలీస్ స్టేషన్ లో ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు వెంటనే క్లూస్ టీం, డాగ్ టీం తో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా ఇటీవల వరుస దొంగతనాలతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఆసుపత్రులకు, శుభకార్యాలకు ఇంటిని వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లాలంటే తమ ఇంటిని ఎవరు దోచుకుంటారోనన్ని భయభ్రాంతులకు గురవుతున్నారు. సాక్షాత్తు జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా, జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ కూత వేటు దూరంలో జరిగిన దొంగతనం నగరంలోని భద్రత పై సవాల్ విసురుతున్నారు దొంగలు. నగరం నడిబొడ్డులో వరస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు వారిని పట్టుకోవడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయంలో రోజు పోలీసులు గస్తీ నిర్వహించడం లేదని, అడపాదడపా పోలీసులు గస్తీ నామపుమత్రమే నిర్వహించడంతో దొంగలు రెచ్చిపోతున్నారని వాపోతున్నారు స్థానికులు.

# అందరి వాడు నడకుదిటి నరసింహారావు

**- బందరు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతారు- రాజకీయాల్లోకి రావడానికి ఆయనే స్ఫూర్తి - నడకుదిటి నరసింహారావు జయంతి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర భావోద్వేగం**



**మచిలీపట్నం ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**బందరు చరిత్రలో చిరస్మరణీయుడు నడకుదిటి నరసింహారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు %ఢ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన నడకుదిటి నరసింహారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పిలిచిన వెంటనే పలిచే మనిషిగా బందరు ప్రజల్లో నిలిచిపోయారన్నారు. అలాంటి వ్యక్తి తప్పుడు కేసులో నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు కన్నీరు పెట్టుకున్నారని, ఆ దిగులుతోనే మూడేళ్ల క్రితం కన్ను మూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిషింగ్ హార్బర్, కేంద్రీయ విద్యాలయం, భారత్ సాల్ట్ నిర్మాణం, సిమెంటు రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో బందరు వాసుల గుండెల్లో చెక్కు చెదరని స్థానం సంపాదించుకున్నారు. బలహీన వర్గాల గొంతుకను చట్ట సభల్లో వినిపించిన వ్యక్తి అన్నారు. మత్స్య శాఖ మంత్రిగా ఉంటూ మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ ప్రవేశపెట్టిన ఘనత నడకుదిటిదేనన్నారు. ఆయన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన మార్గదర్శనంలోనే అడుగులు వేశానని అన్నారు. జీవితంలో ఎప్పటికీ ఆయనకు మచ్చ తెచ్చే పని చేయబోను అన్నారు. త్వరలోనే ఆయన పుట్టిన ప్రాంతమైన గిలకల దిండి మత్స్యకార ప్రాంతంలో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, సొంత నిధులతో విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుడతానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# ఫోటోగ్రఫీలోని నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిరోజూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఫోటోగ్రఫీలోని నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని, జిల్లా పరిషత్ సెంటర్ సమీపంలో గల కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్వెస్ మండే డాగూరే కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, సాంకేతిక అభివృద్ధితో ఫిల్మ్ నుండి డిజిటల్ కెమెరాలకు రూపాంతరం చెంది ఎంతో అభివృద్ధిని సాధించింది అన్నారు. ప్రస్తుతం ప్రతి సెల్ ఫోన్ లోనూ అధునాతనమైన ఫీచర్లతో అందరికీ అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఫోటోగ్రఫీలోని నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని సూచించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంత్రి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి రామకృష్ణ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఝాన్సీ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారికి శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనము చేయుగా సహాయ కార్యనిర్వాహణాధికారి వారు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదము, చిత్రపటంను అందజేశారు.అనంతరం మంత్రి కుటుంబసభ్యులతో కలిసి మహామండపం 2వ అంతస్తు నందు అన్నదానం హాలు నందు భక్తులతో కలిసి అన్నప్రసాదమును స్వీకరించారు.ఆలయ అధికారులు దేవస్థానం నందు ప్రతి రోజు జరుగు అన్నప్రసాదం కార్యక్రమం గురించి మంత్రివర్యులకు వివరించారు.

# రౌడీ షిటర్స కదలికలపై ప్రత్యేక నిఘా...

- గంజాయి స్మగ్లింగ్,బానిసలను నిద్ర పోనివ్వం
- బ్లేడ్ బ్యాచ్చిలనూ వదలబోము
- కొత్తగా బాధ్యతలు చేపట్టిన కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట పోలీసు స్టేషన్లో సి ఐ గా కొత్తగా భాద్యతలు చేపట్టిన ఎస్ కొండలరావు స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాను భాద్యతలు చేపట్టి వారం అవుతుందని ఈ వారం రోజుల్లో తన స్టేషన్ పరిధిలో ప్రధానమైన సమస్యగా గంజాయి స్మగ్లింగ్, గంజాయి బానిసలదే నని తొలుత దాన్ని నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.తన స్టేషన్ పరిధిలో మొత్తం 170 మంది రౌడీలు ఉన్నారని వారందరి కదలికలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి బ్యాచ్చి తో పాటుగా బ్లేడ్ బ్యాచ్చి పై కూడా తమ పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి మత్తులో యువత చిత్తవ్వకుండా తమవంతు కృషి చేస్తానని అలాగే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణ, రక్షణ ధ్యేయం గా తమ సిబ్బంది సహకారంతో పాటు పడతామని సి ఐ ఎస్ కొండలరావు వివరించారు. నేరస్తుల కదలికలపై ఓ కన్నీసి ప్రజల ఆస్తుల, ప్రాణాలు కాపాడతామని సి ఐ భరోసా ఇచ్చారు.

# దోమల నియంత్రణకు తరచుగా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయండి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** దోమల వల్ల కలిగే వ్యాధులను నియంత్రించేందుకు, దోమల నియంత్రణ ఎంతో ముఖ్యమైనదని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ తన పర్యటనలో కనకదుర్గ నగర్, బుడమేరు కాలువలో ఉన్న నీటి పైన ఎంఎల్ ఆయిల్ తో డ్రోన్ ద్వారా స్ప్రే చేయమని అధికారులను ఆదేశించారు.విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలో ఎన్టీఆర్ సర్కిల్, కనకదుర్గ నగర్, గుణదల వద్ద గల మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్లను, సర్కిల్ 2 పరిధిలో గల బుడమేరు కాలువను, సర్కిల్ 1 పరిధిలోగల గొల్లపాలెం గట్టు ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా సర్కిల్ 3 పరిధిలో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్, కనకదుర్గ నగర్ పర్యటించి పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఐలా కార్పొరేషన్ సమన్వయంతో విజయవాడ నగరపాలక సంస్థ హద్దుల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. కనకదుర్గ నగర్ లో డ్రైనలలో సిల్ట్ లను తరచుగా తీస్తూ, దోమల నివారణకు డ్రోన్ ద్వారా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి బుడమేరు కాలువ వద్ద డ్రోన్ ద్వారా జరుగుతున్న ఎమ్మెల్యే ఆయిల్ పిచ్కారి విధానాన్ని పరిశీలించారు. ప్రజలకు దోమల వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తరచుగా ఎమెల్ ఆయిల్స్ ప్రే చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఆలాగేగొల్లపాలెం గట్టు వద్ద జరుగుతున్న ప్రతి ఇంటికి కుళాయి నీటి సర్వే ను పరిశీలించారు. సర్వేలో సెక్రటరీలు చేస్తున్న సర్వే విధానం సరిగ్గా చేస్తున్నారా లేదా అని దగ్గరుండి పరిశీలించారు.ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి. రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంత ప్రాణానికి ప్రమాదం ఎంత”?

## గుంత ప్రాణానికి ప్రమాదం ఎంత”? ఆర్ అండ్ బి అధికారుల అడ్రస్ ఎక్కడ?



**దంతాలపల్లి ఆగస్టు 19 (వార్తా ప్రభ)** దంతాలపల్లి నుండి సూర్యాపేటకు వెళ్లే మెయిన్ రహదారిపై కుమ్మరి కుంట్ల బస్టాండ్ మూలమలుపు వద్ద గుంతలు పడి నిత్యం ప్రయాణించే వాహనదారులకు ప్రమాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఈ గుంతలు ప్రమాదానికి నిలయంగా మారిన అధికారులు అటువైపు తొంగి చూడకపోవడంతో ఆర్ అండ్ బి అధికారులు అడ్రస్ ఎక్కడ అంటూ, స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రమాదాలు జరిగితే తప్ప పనులు చేపట్టారా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే, తప్పించుకునే అవకాశం లేకుండా పోవడం, మూలంగా,, మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా కనిపించడం విశేషం. మెయిన్ రహదారి పరిస్థితిలో ఈ విధంగా ఉంటే గ్రామీణ రహదారుల పరిస్థితి చెప్పనవసరం లేదని స్థానికులు భావిస్తున్నారు. వేల రూపాయల జీతాలు తీసుకుంటున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం, ఇలాంటి గుంతలు ఎక్కడ ఉన్నాయని కూడా గుర్తించకుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్ అండ్ బి ఉన్నత అధికారులు స్పందించి, స్థానిక అధికారుల తీరుపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకొని రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని కోరుతున్నారు.

# తుంగభద్ర డ్యాం లో 'క్రస్ట్ గేట్' స్థానంలో 'స్టాప్ లాగ్' ఏర్పాటు చెయ్యటం అద్భుతం

■ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెూస్పేట్ లోని తుగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన 19వ గేట్ స్థానంలో... స్టాప్ లాగ్ ఏర్పాటు ప్రక్రియ నవిజయవంతంగా పూర్తైన నేపథ్యంలో దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ విజయవాడలోని రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ, దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సూచనలతో హైడ్రో మెకానికల్ ఇంజనీర్, క్రస్ట్ గేట్స్ నిపుణులు ఎన్. కన్నయ్యనాయుడు నేతృత్వంలో ఇంజనీరింగ్ నిపుణుల బృందం – కార్మికులు అంకితభావంతో 24గంటలు అవిశ్రాంతంగా శ్రమించి, యుద్ధప్రాతిపదికన మొత్తం ఐదు 'స్టాప్‌లాగ్' లు ఏర్పాటు చేసి, విజయబావుటా ఎగరేశారు. వారికి హృదయపూర్వక అభినందనలు అన్నారు. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సమన్వయంతో సంపూర్ణ సహకారం అందించడంతో ఇది సాకారమయ్యిందని అన్నారు. తుంగభద్ర బోర్డు నిర్వహణలో ఉన్న డ్యాంలో కొట్టుకుపోయిన 'క్రస్ట్ గేట్' స్థానంలో తాత్కాలికంగా 'స్టాప్‌లాగ్స్' ఏర్పాటు చేసి, డ్యాంలో నిల్వ ఉన్న అమూల్యమైన నీరు వృధాగా సముద్రం పాలుకాకుండా కాపాడారని ప్రస్తుతం 84,000 క్యూసెక్కులకుపైగా డ్యాంలోకి నీటి ప్రవాహం ఉండడం ఊరట కలిగించే అంశం. నష్టపోయిన ముప్పై టిఎంసిల నీరు డ్యాంలోకి వారం రోజుల్లోనే చేరి, మళ్ళీ గరిష్ట స్థాయిలో 105టి.యం.సి ల నీరుతో నిండుగా డ్యాం తొణికిసలాడుతుందన్న విశ్వాసం ప్రజలకు కలిగించారని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దారపనేని దంపతులు



**కనిగిరి ఆగస్టు 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని రాజేంద్ర ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పవిత్రను పీజీ పల్లి మండలం చిరుకూరి వారి పల్లె గ్రామ వాస్తవులు చిరుకూరి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని వెంగళమ్మ దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాసుల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి చిరుకూరి వారి పల్లె గ్రామంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వితపు కుమారస్వామి వేదమంత్రాల నడుమ మంగళ హారతుల మధ్య వధూవరులకు వివాహము జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్,తిరివీధీ వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, చిరుకూరి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## శ్రావణ పూర్ణిమ సందర్భంగా వందలాది మంది కి అన్నదానం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ప్యాక్టరీ సమీపంలో ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా వ విజయ దుర్గ అమ్మవారికి రామలింగేశ్వర స్వామి వారికి ప్రాతః కాల సమయంలో 11 ద్రవ్యములతో అభిషేక కార్యక్రమము నిర్వహించారు.మరియు 10 గంటలకు లలితా సహస్రనామ పారాయణ సమయంలో విశేషముగా అన్న సమారాధన కార్యక్రమము జరిగాయి. అన్నదాన ఉభయ దాతలు రాపర్తి చిన్నబ్బాయి జ్ఞాపకార్ధము వారి కుమార్తె అల్లుడు జాగు బాబూరావు లక్ష్మీచే విశేషంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి అయ్యవారి అనుగ్రహకు భక్తులు పాత్రులయ్యారు.ఆలయ అర్చకులు చింతలపూడి సుబ్రహ్మణ్యం, చింతలపూడి పవన్ కుమార్ చేతులు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన బెరకా మినిస్ట్రీస్!!!



**మచిలీపట్నం ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం బెరకా మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో పాఠశాల ,కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులకు వైద్యం, స్వయం ఉపాధి కొరకు ఆర్థిక వస్తు రూపంలో సహాయం చేశారు బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్. ఈ కార్యక్రమం గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకుడు రావి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా 54 మంది విద్యార్థులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ చేస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ప్రభుత్వంతో కలిసి లబ్ధిదారులకు మరింత సహాయం అందించడానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ ఆదర్శంగా తీసుకొని మరిన్ని స్వచ్ఛ సంస్థలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్ చదువుకున్న విద్యార్థికి ల్యాప్టాప్, కరెంట్ షాక్ వల్ల కాలు కోల్పోయిన వ్యక్తికి, ప్రత్యేక అవసరాలు గల మరొక వ్యక్తికి స్వయం ఉపాధి కోసం వస్తువులు, విద్యార్థులకు చెక్కు రూపంలో ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బేరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్, జనసేన పార్టీ నాయకుడు బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, తిరుమాని వెంకటేశ్వరరావు, కాగిత రమాదేవి, శివ, కాజా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విజేత స్కూల్ లో "రక్షా బంధన్" వేడుకలు.



**పొదలకూరు ఆగష్టు 19 (వార్తా ప్రభ)** పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో "రక్షాబంధన్" వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ అన్న-దమ్ముల బంధం, అక్క చెల్లెల బంధం ఏప్పుడు ప్రత్యేకమైనదని, సోదరుడు మరియు సోదరి మధ్య ఉన్న బంధం జీవితాంతం శాశ్వతంగా జ్ఞాపకాలతో ఉండే ఉత్తమ సంబంధాలు ఒకటిని, ఈ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం రక్షాబంధన్ పండుగ జరుపుకుంటామని, అన్ని సందర్భాల్లో ఒకరికి ఒకరు అండగా ఉంటారని అటువంటి అద్భుతమైన సంబంధాన్ని జరుపుకోవడానికి మరియు గౌరవించుకోవడానికి రక్షా బంధన్ పండుగ జరుపుకుంటారని, ఈ అలవాటు విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలని తోటి స్నేహితుల పట్ల, విద్యార్థిని విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలుగుతూ సోదరీ సోదరీమణులు భావం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల బాల బాలికలు రాఖీలు కట్టుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## నకిలీ విలేఖరి పై ఫిర్యాదు!!!




**మచిలీపట్నం ఆగస్ట్ 19 (వార్తాప్రభ):** వరం సెంట్రల్ మాల్ లోని సిబ్బందిపై దాడి చేసి దుర్భాషలాడిన నకిలీ విలేఖరి. జర్నలిజం ఈ మాట వింటే చాలా గర్వంగా ,ధైర్యంగా ఉంటుంది. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియపరుస్తూ సమాజ శ్రేయస్సు కోరుకుంటారు జర్నలిస్టులు. అయితే కొంతమంది వాహనంపై ప్రెస్ అని స్టిక్కర్ వేసుకుని నకిలీ విలేకరులు హల్చల్ చేస్తున్నారు. దీనితో విలేఖరి పదం యొక్క విలువను కొంతమంది వ్యక్తులు రోజు రోజుకు దిగజారుస్తున్నారు. వరం సెంట్రల్ మాల్ లో నకిలీ విలేఖరి, విలేఖరినీ అని బెదిరింపులకు పాల్పడి సిబ్బందిపై దాడి చేసిన ఘటన మచిలీపట్నంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం బందరు నగర అభివృద్ధికి వరం సెంట్రల్ మాల్ ఒక ప్రత్యేక పాత్ర పోషించింది. ప్రతిరోజు వేలాది మంది ఈ మాల్ లో షాపింగ్ చేస్తుంటారు. ఆదివారం మధ్యాహ్నం ఓ వ్యక్తి పూటుగా మద్యం సేవించి వరం సెంట్రల్ మాల్ కు వచ్చాడు.ఆ వ్యక్తి ప్రవర్తన సరిగ్గా లేకపోవడమే కాక విచక్షణ కోల్పోయి పివిఆర్ సినిమా సెకండ్ ఫ్లోర్లో సిబ్బందిపై దాడికి పాల్పడ్డాడు. ఇదేమిటి అని అడిగినందుకు వారిని దుర్భాషలాడుతూ నేను విలేకరిని అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని, నకిలీ విలేఖరి తీసుకువచ్చిన వాహనమును దారికి అడ్డంగా వెనుక వాహనాలు వెళ్లకుండా ఎగ్జిట్ గేటు వైపు అడ్డంగా పార్క్ చేసి గందరగోళం సృష్టించాడని వరం సెంట్రల్ మాల్ యాజమాన్యం తెలిపింది.నకిలీ విలేఖరి తీసుకొచ్చిన వాహనంపై ప్రెస్ అన్ని స్టిక్కర్ ఉండటంతో విలేకరుల వృత్తిపై అపార గౌరవం, నమ్మకం ఉన్న వరం సెంట్రల్ యాజమాన్యం, సిబ్బంది, నకిలీ విలేకరులను ప్రోత్సహించకుండా వారి ఆగడాలని అరికట్టడానికి మచిలీపట్నం చిలకలపూడి పోలీసు స్టేషన్ లో నకిలీ విలేఖరి పై ఫిర్యాదు చేశారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీ కార్యాలయం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వంశీధర్ రెడ్డి



**చేజర్ల ఆగష్టు 19 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి సోమవారం కార్యాలయాన్ని ఓపెన్ చేయడం జరిగినది తరువాత బిజెపి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి పదాధికారుల సమావేశాన్ని ప్రతినెలా జరుపుకోవాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు.అనంతరం పలు అర్జీలను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అనంతరం మండలంలోని ఆదురుపల్లి సెంటర్లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు బిజెపిలోకి పలువురు చేరడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నందుకు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు బత్తల కృష్ణయ్య అల్లంపాటి నారాయణరెడ్డి యానాదిరెడ్డి కుంకు బాలయ్య నాయుడు తెల్లపాటి వెంకట రామనాయుడు మీసాల నాగేశ్వరరావు కామంచి భద్రయ్య ప్రేమ్చంద్ లాలి వెంకటయ్య ప్రతాపరెడ్డి మండల దళిత మోర్చా అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు గొల్లపల్లి కొమ్మల ప్రసాద్ దాసరి హజరత్తయ్య కోటిరెడ్డి ఆదూరుపల్లి చీర్ల వెంకటయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలో వారి యువ నాయకులు పాల్గొన్నారు.



## కలకత్తా ట్రైనీ డాక్టర్ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

శ్రీ కోట రాఘవయ్య, రవితేజ స్కూల్ ఆధ్వర్యంలో కోడూరు మెయిన్ రోడ్డుపై భారీ ర్యాలీ




**కోడూరు, ఆగస్టు 18 (వార్తా ప్రభ) :**గత కొద్దిరోజుల క్రితం కలకత్తా లోని ఒక మెడికల్ కళాశాలలో ట్రైనీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన ను నిరసిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారం సాయంత్రం కోడూరు లోని శ్రీ కోట రాఘవయ్య, రవితేజ స్కూల్ ఆధ్వర్యంలో రవితేజ స్కూల్ వద్ద నుంచి కోడూరు ప్రధాన సెంటర్ వరకు ప్లకార్డులు,కొవ్వొత్తుల తో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోట రాఘవయ్య విద్యాసంస్థల గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు మాట్లాడుతూ నిర్భయ, దిశా చట్టాలు ఉన్నప్పటికీ మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, హత్యలు నివారించడానికి మన దేశ లో మరింత బలమైన చట్టాలు తక్షణమే తీసుకువచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.అనంతరం అఘాయిత్యానికి గురైన విద్యార్థిని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రతి ఒక్కరూ కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ ర్యాలీలో రవితేజ స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్, జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కాగితాల జగన్ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూస్ లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డాగురె కెమెరా తయారు చేసి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఫోటోగ్రాఫర్ల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు గ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.



**చల్లపల్లి: అవనిగడ్డ: ఆగస్టు 19(వార్తాప్రభ ప్రతినిధి)**సోదర, సోదరీమణుల బందానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.సోదరుని రక్షణ,ఆదరణ కాంక్షిస్తూ అక్కా చెల్లెళ్ళు అన్నదమ్ములకు రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీ.శ్రావణ పౌర్ణమి రోజున అక్కాచెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీ కట్టి , మిఠాయిలు పంచుకున్నారు.

## మన ఇంటి ఆడబిడ్డతో పాటు ప్రతి ఆడబిడ్డను గౌరవిద్దాం

■ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో సోమవారం రాఖీ పౌర్ణమి పర్వదినాన పురస్కరించుకొని మహిళ సోదరమణులు కాంగ్రెస్ యువ నాయకులైన గాదె శివ చౌదరి, బచ్చు మల్లీ కి రాఖీ కట్టిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్య 115 డివిజన్ మహిళ అధ్యక్షురాలు మారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు గాదె శివ చౌదరి మాట్లాడుతూ మానస సంబంధాల్లోని పవిత్రమైన సహోదర భావాన్ని బలోపేతం చేసే రక్షాబంధన్ . అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమ అనురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకుంటారు.మంచిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని మంచి లీడర్ తయారవ్వాలని రాఖీ కట్టే స్వీటీ తినిపించి ఆశీర్వాదం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి బాలాజీ నగర్ 115 డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతి సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకులు జ్యోతి మహిళ మనలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి



**కంకిపాడు ఆగస్టు 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులోని పంచాయతీ కార్యాలయంలో లైన్స్ క్లబ్ వారికి ఆధ్వర్యంలో సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 250 మందికి ఉచితంగా షుగర్, బీపీ, ఈసీజీ, ఎకో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంకిపాడు లైన్స్ క్లబ్ అధ్యక్షులు వి.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నెలలో మొదటి వారంలోని ఆదివారం కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తామని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు బండి జ్యోతి, గోవింద్ రావు, భారతి శంకరరావు సర్పంచ్ బాకీ రమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఆర్ మెగా జ్యూయలరీ షోరూం ప్రారంభోత్సవం.



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**పట్టణం ముక్త్యాల రోడ్డు బంగారు కొట్ల సెంటర్ నందు శ్రీరామ్ సుబ్బారావు జువెలర్స్, వెండి, బంగారం మరియు డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ ను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు.




# మహిళ కార్మికరాలకి న్యాయం చేసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో"24 మంది మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాలుగా నుండి పని చేస్తున్నారు. కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న 24 మంది మహిళా కార్మికురాలకు రావాల్సిన మే, జూన్ రెండు నెలల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళా కార్మికురాలను బయటకు పంపించేవారు. అయితే విషయాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు, వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి పాత,నూతన మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళా కార్మికురాళ్లకి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, వారికి మే నెల వేతనం ఇప్పించారు. అలాగే జూన్ నెల ఒక వారం టైం ఇవ్వమని కంపెనీ మేనేజ్ మెంట్ కార్మిక నాయకుడు రవిసింగ్ తో చెప్పడంతో రవిసింగ్ మేనేజ్ మెంట్ మాటకు విలువ ఇచ్చి ఒక వారంలో మిగతా నెల కూడా ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇవ్వడంతో మహిళా కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళ కార్మికురాలు కార్మిక నాయకుడు రవిసింగ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ఘనంగా విఖనస జయంతి



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**వైఖానస ఆగమ కుల గురువు విఖనస మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో విఖనస జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూమాటి జయ నరసింహాచార్యులు, తూమాటి కిరణ్ యోగానంద ల ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శేషాచల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ( కొత్త వెంకటేశ్వర స్వామి) ఆలయంలో ఉదయం విఖనస మహర్షి మూలవిరాట్ మూర్తికి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలను ప్రత్యేక అలంకారాలను అనంతరం ప్రత్యేక పూజల ను నిర్వహించారు.శ్రావణ పౌర్ణమి సందర్భంగా విఖ నసమహర్షి జయంతి విశేషాలను వైఖానస అర్చక ప్రముఖులు తూమాటి జయ నరసింహాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఖానస ప్రముఖులు సిరికొండ పురుషోత్తమాచార్యులు, వేదాంతం వెంకటాచార్యులు, అలహరి చక్రపాణి, వేదాంతం శ్రీధరాచార్యులు, గుడిపూడి భాను ప్రకాష్, మారుతి ప్రసాద్, వేదాంతం ఆంజనేయచార్యులు తదితర వైఖానస ప్రముఖులు అర్చకులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులకు వినతి



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**పట్టణం లోని రైతు బజార్ ముందు సెంటర్ డివైడర్ స్థానంలో కందకాన్ని పూడ్చి రోడ్డుకు సమానంగా చేయాలని,జగ్గయ్యపేట-కోదాడ రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలని, ఆర్ అండ్ బి రోడ్లను శుభ్రం చేసేందుకు డస్ట్ అబ్జర్వర్ యంత్రాలను తీసుకురావాలని రోడ్ల విస్తరణలో తొలగించిన చెట్ల స్థానం లో కొత్త మొక్కలను నాటాలని పట్ట ణంలో డాంగే నగర్ చెందిన సామాజిక కార్యకర్త లంకపల్లి రవి ప్రసాద్ ఆర్ అండ్ బి అధికారులకు సోమ వారం వినతిపత్రం అందజేశారు.

## త్రి మాత్ర పద గేయం




ఇంటిలోని పోరు
చూడ కదలి హెూరు
అక్షరాల నిజము
ఎవరు ఓపలేరు
మాట్లాడే తీరు
మంచిదైన నోరు
స్ఫూర్తికి కారణము
కీర్తికి సాధనము
ఇంట కన్నవారు
మిన్న ఉన్నఊరు
ఎన్నటికీ పోదు
శ్రేష్ఠమైన పేరు
మనసు ఉన్న వారు
ఎవరు సాటి రారు
అహర్నిశలు జనం
సంక్షేమం కోరు

**-గద్వాల సోమన్న**
9966414580

## ఘనంగా ఎల్ ఈ ఎఫ్ చర్చ్ 89వ వార్షికోత్సవం



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**మండలంలోని మల్కాపురం గ్రామంలో ఆదివారం రాత్రి లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ ఇ ఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం స్థానిక సంఘకాపరి టి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు క్రైస్తవ పాటలు, నృత్యాలు, నాటికతో ఆహుతులను అలరించారు. అనంతరం ఖమ్మం పరిచయకులు బ్రదర్ దీవెన కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పాస్టర్లు శ్యాంసన్, ఏ రాజారావు, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు

# పీజీ.డాక్టర్ సంఘటనలో దోషులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి- డా.చప్పిడి



**కాకినాడ ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ గాంధీ నగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై పెంకె గోవిందరాజు అధ్యక్షతన కలకత్తాలో పీ.జీ.వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి,హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ పీజీపై జరిగిన సంఘటన సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేసిందని మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామో ఈ సంఘటనతో అర్థం అవుతుందని ఆడపిల్లను బయటికి పంపాలంటేనే భయపడే పరిస్థితుల్లో మనం బతుకుతున్నామని మనకు ప్రాణాలు పోసే వైద్యులపైనే ఇటువంటి అఘాయిత్యం జరగడం చాలా దారుణమైన విషయమని ప్రభుత్వం తక్షణమే స్పందించి దీనికి కారకులైన దోషులను కఠినంగా ఉరితీయాలని కోరారు.డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు తరచుగా జరగడం చాలా బాధాకరమైన విషయమని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి దానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించడం వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అరికట్టగలమన్నారు.అలాగే చిన్న వయసు నుండే యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటంవల్ల ఇటువంటి అఘాయిత్యాలు ఇంకా ఎక్కువ అవుతున్నాయని తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో చూడాలని వారి ప్రవర్తన పై ఎటువంటి అనుమానం వచ్చినా వారికి తగిన కౌన్సిలింగ్ ఇచ్చి మంచి మార్గంలో వెళ్లేలా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఒంటిమామిడి జంక్షన్ దగ్గర నుండి ర్యాలీ నిర్వహించి గాంధీనగర్ పార్కులో గల గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అలై కె. సతీష్,ఆర్. సి.అలై దుర్గా సుభద్ర,డి.సి.ఎస్ అలై కిరణ్ కుమార్, క్లబ్ కోశాధికారి ఆలై కొత్త శ్రీరాములు, అలై వనుం ఉపేంద్రనాథ్,అలై. ప్రసాద్,అలై.శ్రీదేవి,అలై.నీలపాల శ్రీనివాస్,బి. ప్రవీణ్,పిల్లి శ్రీనివాస్, వై.నాగేంద్ర, ఎం. కిరణ్,అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటర్లు అపహరణ



**పెనుగంచిప్రోలు ఆగస్టు 19 (వార్తప్రభ)**మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో గత రాత్రి సమయంలో లక్ష రూపాయలు విలువగల వ్యవసాయ మోటర్ లు అపహరణ జరిగినది.గ్రామానికి చెందిన అత్తులూరి అచ్యుతరావు, చెరుకుమల్లి వెంకటరమణ, దుగ్గిపాటి భద్రయ్య కి చెందిన లక్ష రూపాయలు విలువగల వ్యవసాయ మోటర్ లు అపహరణ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోనికి వచ్చినది.లబోదిబో అంటున్న రైతులు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగాకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పెనుగంచిప్రోలు పోలీసులు.

# కబ్జాలో ఒకరు పాస్ బుక్ లో మరొకరి పేరు.

## "ధరణి తప్పిదం వల్ల తన సొంత భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి" గుండిగ జోసఫ్



**అడ్డగూడూరు: ఆగస్టు (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని గోవిందపురం గ్రామంలో గుండిగా జోజప్ప తండ్రి తానయ్య అలియాస్ జోసెఫ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం గోవిందపురం మండలం అడ్డగూడూరు జిల్లా యాదాద్రి భువనగిరి గతంలో 16.02.2022 న తిప్పాబత్తినిన బాలశౌరి నుండి కంచనపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 482 లో 3.01 ఎకరాల ఒక గుంట కొనుగోలు చేశాను. ఇదే సర్వే నెంబర్ లో 2018-19 సంవత్సరంలో ధరణి తప్పిదం వలన బోరంపేట బాలరాజుకు ఉండవలసిన భూమి బౌరోజు దుర్గాప్రసాద్ కు ధరణి ఆన్లైన్ లో నమోదు అయినదని ఆ భూమి అతనిది కాదని రేపాక డి గ్రామానికి చెందిన చిప్పలపల్లి మహేందర్ నాథ్ మా భూమి తనదని 22.09.2022 లో అడ్డగూడూరు తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ భూమికి హద్దులు నా భూమి పై ఉన్న హద్దులు ఒకే విధంగా నమోదు చేసుకొని తనను తన భూమి మీదకి పోకుండా అడ్డుతలిగి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు చేసి 5 ఎఫ్ ఐ ఆర్ లు చేశారు. నేను లింకు దస్తావేజులతో రామన్నపేట కోర్టును సంప్రదించగా భూమి పరిష్కారం అయ్యేవరకు శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ మంజూరు చేశారు. అప్పటినుండి నేను భూమి పై కబ్జా కలిగి ఉన్నాను. పోలీసు అధికారులు ఇద్దరినీ పిలిపించి లింకు దస్తావేజులు ఇవ్వమని కోరగా 1954 సంవత్సరం నుండి లింకు దస్తావేజులు సమర్పించాను. మహేంద్ర నాథ్ మహేంద్ర నాథ్ 2018 -19 లో బేషరాజు సత్యనారాయణ తండ్రి రాఘవ రావు నుండి బౌరోజు దుర్గ ప్రసాద్ కి సాదా బైనమా ద్వారా రిజిస్ట్రేషన్ అయిందని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి పోలీసు వారికి సమర్పించారు. 2007 సంవత్సరం తర్వాత బేషరాజు సత్యనారాయణకు సర్వేనెంబర్ 482లో ఎటువంటి భూమి లేదని సమాచార హక్కు చట్టం ద్వారా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయగా 2018 19 లో దుర్గాప్రసాద్ కు ఎలా సాదా బైనామా చేశారని వివరణ కోరగా దానికి సంబంధించిన ఆధారాలు , ద్రవపత్రాలు కార్యాలయంలో లభ్యంగా లేవని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తప్పుడు సాదా బైనామ ధ్రువపత్రాలు ఇచ్చారని ఆ సాధాబైనామపై సంతకం చేసిన రెవిన్యూ అధికారులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి తహశీల్దార్ సలీమోద్దీన్ ఆ ధృవపత్రంపై ఉన్న సంతకం తనది కాదని ఎవరో తన సంతకాన్ని ఫోర్జరి చేశారని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వివరణ ఇచ్చారు. దుర్గాప్రసాద్ ను వివరణ కోరగా అట్టి భూమి తనది కాదని , బేషరోజు సత్యనారాయణ నుండి తనకు ఏలాంటి రిజిస్ట్రేషన్ కాలేదని వ్రాతపూర్వకంగా పోలీసు వారికి వివరణ ఇచ్చారు. దీనికి సంబంధించిన సమాచారం తన దగ్గర ఉందని జోజప్ప తెలిపారు. తన భూమిని పై అధికారులు రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ వారు ఈ భూ వివాదాన్ని పరిష్కరించి తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# కనిమెర్ల తండా లో డిష్యుం....డిష్యుం

- వాటర్ ట్యాంక్ నిర్వహణపై రెండు వర్గాల మధ్య ఘర్షణ
- కొట్లాటకు దారి తీసిన వైనం
- పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్న ఇరువర్గాలు



**మైలవరం :ఆగస్టు 19 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని కనిమెర్ల తండా లో వాటర్ ప్లాంట్ నిర్వహణ విషయంలో సోమవారం రెండు వర్గాల మధ్య డిష్యుం....డిష్యుం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కనిమెర్ల తండా, నాగులూరు తండా, పోరాట నగర్, కత్తుల తండా ఈ గ్రామాలకు స్వచమైన మంచినీరు సరఫరా చేసేందుకు 2020 లో దాతలు, గ్రామస్తుల సహకారంతో కనిమెర్ల తండా లో మినరల్ వాటర్ ప్లాట్ ఏర్పాటు చేశారు. ట్రస్ట్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ను నడిపేందుకు గ్రామస్తులు కమిటీగా ఏర్పడ్డారు.అయితే కమిటీలో సభ్యుడైన బాణావతు వాసు అనే వ్యక్తి కి నాలుగేళ్ళ పాటు ప్లాంట్ నడుపుకునేం దుకు రూ.70 వేలు కి లీజుకి ఇస్తూ కమిటీ వారు అగ్రిమెంట్ రాసుకున్నారు. 20-09-2020 నుంచి 19-09-2024 వరకు ఉంటుందని అగ్రిమెంట్ రాసుకు న్నారు.అప్పటినుంచి వాసు 20 లీటర్ల క్యాను రూ.5 లు చొప్పున ప్రజలకు సరఫరా చేస్తున్నాడు. అయితే గ్రామాని కి చెందిన కొందరు కలిసి వాటర్ ప్లాంట్ కమిటీ వారికి అప్పగించాలని వాసు ని అడుగగా అందుకు వాసు నిరాకరించినట్లు తెలిసింది.ఇంకా లీజు గడువు పూర్తి కాలేదని అప్పటి వరకు ప్లాంట్ ను అప్పజెప్పేది లేదని చెప్పడంతో మాట మాట పెరిగి రెండు వర్గాల వారు ఘర్షణ పడ్డారు.ఈ ఘర్షణ ముదిరి కొట్లాట కు దారితీసింది.ఈ దాడిలో ఇరువర్గాల వారికి స్వల్ప గాయాలు కాగా వాసు, శంకర్ ల తలకు బలమైన గాయాలు అయ్యాయని తెలిసింది.స్థానికుల సమాచారంతో పోలీసులు రంగప్రవేశం చేయగా గొడవలు సద్దుమనిగాయి. గొడవలు పడ్డా రెండు వర్గాల వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.కొట్లాటలో గాయపడ్డా వారిని పోలీసులు ఆసుపత్రి కి తరలించారు.ఇరువర్గాల వారు చేసిన పిర్యాదులపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు.

# మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకి రాఖీ కట్టిన బ్రహ్మా కుమారీలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రహ్మా కుమారీలు వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకి రాఖీ కట్టారు. రాబోయే రోజుల్లో ఆయన ఎన్నో విజయాలు సాధించాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా అభిలషించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదరీమణులు లేని తనకు నియోజకవర్గ ఆడపడుచులు చూపుతున్న ప్రేమ, ఆప్యాయతలు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. రాఖీ పౌర్ణమి సోదరభావానికి నిలువెత్తు నిదర్శనం అని.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గొప్ప ఆచారమని పేర్కొన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం అనాదిగా వస్తోందన్నారు. ఆ దుర్గమ్మ చల్లని దీవెనలు అక్కచెల్లెమ్మలపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# కే.యం. ప్రతాప్ కు రాఖీలు కట్టిన సోదరీమణులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 వార్తా ప్రభ) :** రాఖీ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలా, బస్తీల మహిళా సోదరిమణులు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ కి, తన నివాసంలో రాఖీలను కట్టి మిఠాయిలను తినిపించారు. రాఖీలను కట్టిన ఆడపడుచులకు చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, అన్నాచెల్లెల అనురాగానికి రాఖీ పండుగ ప్రతీక అని, రాఖీ పండుగ సోదర, సోదరీమణుల బంధాన్ని దృఢపరుస్తుందని తెలిపారు. కుల,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ,రాఖీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాఖీ పర్వదిన వేళ ప్రజానాయకుడు మురిసిన వేళ...



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన మహిళా సోదరీమణులు, నాయకురాల్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి "రాఖీలను" కడుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలలో ప్రతీ పండుగలలో ఒక పరమార్థం దాగివుందని,సోదరభావాన్ని పెంచే ఈ రాఖీ పర్వదిన వేళ మహిళా సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. నేడు రాజకీయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నేను హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడంలో మహిళా సోదరీమణుల కృషి ఎంతగానో ఉందని ఈ సంధర్భంగా వారికి మరోమారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# విజ్ఞాన్ స్కూల్ నందు రాఖీ పౌర్ణమి వేడుకలు



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారంహొ విజ్ఞాన్ హై స్కూల్ నందు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు రాఖీ ఆకృతి వచ్చేలా ఏర్పడి తమ ఉత్సాహాన్ని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూహొ అన్నకు గాని, తమ్ముడికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే ఈ రాఖీ సోదర ప్రేమకు ప్రతీక అని, తన సోదరుడు మహెూన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ సోదరి రాఖీ కడితే,హొ ప్రతి కష్టంనుండి నిన్ను కాపాడతానని సోదరుడు అభయమిస్తాడని ,వయస్సుతో నిమితం లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకొనే ఈ పండుగ మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాల విశిష్టత ను తెలిపే పండుగలలో ముఖ్యమైనదని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి మహోత్సవం విగ్రహావిష్కరణ




**అమలాపురం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** బహుజన రాజ్యంగా స్ఫూర్తి ప్రదాత బహుజనులకు ఆత్మగౌరవం, రక్షణ దక్కాలంటే రాజ్యాధికారమే సాధన మని భావించి బహుజన కులాలను ఒక తాటిపైకి తీసుకువచ్చిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఐజి వెలివెల సత్యనారాయణ గౌడ్ సూచించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోనసీమ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం కామనగ రువు గ్రామ పరిధి చల్లపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన పాపన్న గౌడ్ నిలువెత్తు విగ్రహాన్ని ఎమ్మెల్యే అయితాబ త్తుల ఆనందరావుతో కలిసి ఐజీ సత్యనా రాయణ గౌడ్ ప్రారంభించారు.అనంతరం జరిగిన సభకు కోనసీమ గౌడ్ సంఘం అధ్యక్షులు రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన పోలీసు శాఖ ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ ఒక సామాన్యమైన కుటుంబంలో పుట్టి బహుజనుల కోసం పెత్తందారులను ఎదిరించి నిరంకుశత్వ పాలనన నుండి విముక్తి కల్పించిన పాపన్న గౌడ్ చరిత్రను తెలుసుకుని ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే పెత్తందారుల చేతుల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలు నలిగిపోయేవారన్నారు.ఆ బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించేందుకు ఆనాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజలను ఏకం చేసి పోరాటంతో పెత్తందార్లను తరిమికొట్టారని వివరించారు.ఇది చరిత్ర చెబుతుందన్నారు.ఆయన సిద్ధాంతాలను ముందుకు తీసుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఆధారపడి ఉందని, ఆ దిశగా అడుగులు వేయాలంటూ ఎమ్మెల్యే సూచించారు. ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయ్యాలన్న సంకల్పంతో సాహసోపేతమైన ధీరుడుగా పాపన్న గౌడ్ పోరాటం చేశారని,అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.అనంతరం ముఖ్య అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి,విశ్రాంతి డీఎస్పీ ఈడే అశోక్ కుమార్ గౌడ్, బొర్రా ఈశ్వరరావు, అల్లాడి సోంబాబు,శిరిగిబత్తిన రాజరాజేశ్వరి, కామన మధు, రేలంగి దుర్గారావు,అధికారి జయ వెంకటలక్ష్మి, పెచ్చెట్టి విజయలక్ష్మి,మట్ట సత్తిబాబు,దాసరి గోవిందరావు, రాజులపూడి సత్యనారాయణ, కామన గంగాధరరావు,వేముల రాంబాబు,రాజులపూడి మహేష్ ,వేముల శ్రీనివాస్ గౌడ్,గౌడ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిలి వారి భగవాన్ పూతరేకులు ప్రారంభం



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** సాంప్రదాయ రుచుల నిలయంగా పేరొందిన మంచిలి వారి భగవాన్ పూతరేకులు షాపును కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యే లు వనమాడి కొండబాబు,పంతం నానాజీలు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు మాట్లాడుతూ శుచితో కూడిన రుచికరమైన నాణ్యమైన వంటకాలు అందించాలని కోరారు.అనంతరం భగవాన్ పూతరేకులు యాజమాన్యం మాట్లాడుతూ గోదావరి జిల్లాలలో ఎన్నో రుచులు గుర్తుకొస్తాయని, వాటిలో ఒకటైన పూతరేకులు 300 సంవత్సరాలు చరిత్ర కలిగిన పూతరేకులు తయారీ విధానంలో అత్తిలి మండలంలోని మంచిలి గ్రామంలో మంచిలి వారి భగవాన్ పూతరేకులు, డ్రై ఫ్రూట్స్ తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నామనీ మంచిలి వారి భగవాన్ పూతరేకులు ఇతర రాష్ట్రాలకు దేశ విదేశాలకు కూడా సరఫరా చేస్తున్నామని, ఇప్పుడు మన కాకినాడ భానుగుడి సెంటర్లో మీకు అందుబాటులో ప్రారంభించడం జరిగింది అన్నారు.అదేవిధంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే చేతులు మీదుగా భగవాన్ పూతరేకులు భానుగుడి సెంటర్ లో బ్రాంచిను ప్రారంభోత్సవం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు అన్నారు. నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు చంద్రబాబు, లోకేష్, టీడీ.జనార్ధన్, ఎమ్మెల్యే కొండబాబు ఆశీస్సులతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సుబ్బు తదితరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారికి చెరుకూరి సాయిరాం వర్మ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి జయబాబు ఏర్పరచిన చీరలను కానుకగా అందించి నూజివీడు ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొలుసు రమేష్ బాబు అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 812 రోజు పేదలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతోందని, త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా ప్రారంభమౌతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ వీరబాబు,ఆటో యూనియన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# లోకేష్, యర్లగడ్డలకు రాఖీ కట్టిన సాయి కల్యాణి




**గన్నవరం, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్నాచెల్లెళ్లు..అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగగా జరుపుకుంటున్నారు. మంత్రి లోకేష్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావులకు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి రాఖీ కట్టారు. ముందుగా ఉండవల్లిలోని లోకేష్ ఇంటికి వెళ్లిన సాయి కల్యాణి, ఆయనకి రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు. అనంతరం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడలో గన్నవరం యార్లగడ్డ వెంకట్రావు వారి స్వగృహంలో ఆయనకి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకుని శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ తినిపించారు..అక్క తమ్ముళ్ళు, అన్న చెల్లెళ్ళ అనుబంధం, ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అని లోకేష్, యార్లగడ్డ అన్నారు.

# నూతన సీఐ సురేష్ కు బీసీ సంఘాల అభినందన




**గిద్దలూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** 139 కులాల జేపిసీ రాష్ట్ర కార్యదర్శి మరియు గిద్దలూరు లోని వేణుగోపాలస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ఓ వెంకటయ్య ఆధ్వర్యంలో కొత్తగా గిద్దలూరు అర్బన్ ఏరియా కు బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సురేష్ ని మర్యాదపూర్వకంగా బీసీ సంఘాల నాయకులు కలిసి పూలమాలతో, శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు , బీసీ నాయకులు పరదేశి రాజశేఖర్ , కోటిలింగాచారి , బి ఓబులేసు , పద్మనాభీచారి వీర బ్రహ్మచారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఓ వెంకటయ్య సిఐ ని ఆగష్టు 26 న కృష్ణాష్టమి పండుగకు ఆహ్వానించగా రావడానికి సానుకూలంగా స్పందించినారు.

# భారతదేశాన్ని విశ్వ గురు పీఠము పై నిలుపగలిగేది ఉపాధ్యాయు లే..




● ఏపీ,జె.ఎ.సి, చైర్మన్ కె.వి శివారెడ్డి

**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** దేశ భవిష్యత్తు ను తీర్చిదిద్ది భారత దేశాన్ని విశ్వగురు పీఠ స్థానము పై నిలుప గలిగే సామర్థ్యం ఉపాధ్యాయుల కు మాత్రమే ఉందని వారి సమస్యల పరిష్కారానికి ఏ పీ, జే.ఏ.సీ, నిబద్ధత తో పనిచేస్తుందని ఏ.పీ, జె.ఎ.సి చైర్మన్ కె.వి శివారెడ్డి అన్నారు. విజయవాడ లోని డెమోక్రటిక్ పీ.ఆర్.టి.యు, రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించ బడిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.వి శివారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ పదోన్నతులు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఏపీ, జె.ఎ.సి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్.ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టియు స్థాపించిన అనతి కాలంలోనే అనేక జిల్లాలకు విస్తరించి గణనీయం గా సభ్యత్వాన్ని పెంచుకొని నేడు ఏపీ, జె.ఎ.సి,లో ప్రతిష్టాకరమైన ఏపీ జేఏసీలో సభ్యత్వాన్ని తీసుకోవడం. అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు. ఉపాధ్యాయ సేవాదళ్. అనే విద్యా సామాజిక సేవ విభాగాన్ని ఏర్పాటు చేసి దానిద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్ల. సమస్యల పరిష్కారానికి. ఏపీ,జే.ఏ.సీ నే సరైన వేదికని దాని నిబంధనలకు అనుగుణంగా. పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింప చేయాలని, పిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ మెడికల్ రీయంబర్స్మెంట్ సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్ని క్యాడర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పాఠశాల నిర్వహణ గ్రాంట్లను తక్షణమే మంజూరు చేయాలని తీర్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరరావు వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది-ఎమ్మెల్యే వసంత

● గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చుల వల్ల రాష్ట్రం అప్పులు పాలైంది

● మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పని చేద్దామని ఎంపి కేశినేని చిన్ని కి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే ● ఎంపి కేశినేని తో కలిసి అనంతవరంలో పాలకేంద్రం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే పని చేస్తాం-ఎంపి కేశినేని చిన్ని




**మైలవరం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** సహకార వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.మైలవరం మండలం పొందుగల గ్రామ శివారు అనంతవరం గ్రామంలో రూ.10.50 లక్షలతో నిర్మించి న ది.అనంతవరం మహిళ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం నూతన భవనాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అమూల్ సంస్థను ఏపీలో ప్రవేశపెట్టి, స్థానిక డెయిరీలు కృష్ణా మిల్క్ యూనియన్, సంగం, హెరిటేజ్ సంస్థలను దెబ్బతీయా లని చూశారనీ,అప్రజాస్వామ్యక విధానాలను ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు.దివంగత నేత ఎన్టీఆర్ పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం, సహకార రంగం పటిష్టం కోసం మాక్స్ చట్టాన్ని తీసుకొచ్చి సన్న, చిన్నకారు రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు.అలాగే గత ప్రభుత్వ దుబారా ఖర్చుల వల్ల రాష్ట్రం పూర్తిగా అప్పులు పాలైందన్నా రు.గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిలో పెడుతు న్నారన్నారని పేర్కొన్నారు.మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పని చేద్దామని మైలవరం శాసనసభ్యులు కృష్ణప్రసాద్ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)కి విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ సభ్యుని నిధులు వాటా ప్రకారం ఎలాగూ మంజూరు చేస్తారని, రాజధానికి దగ్గర గా మైలవరం నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తూ కేంద్రం నుంచి అదనం గా నిధులు మంజూరుచేయించాలని, నిధులకు సంబందించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. మరోవైపు జి.కొండూరు మండలంలోని సున్నంపాడు, మునగపాడు గ్రామాల పరిధిలో గత వైసీపీ ప్రభుత్వం సేకరించి న సుమారు 270 ఎకరాలు భూమి నిరుపయోగంగా ఉందన్నారు.ఈ భూమి ని విజయవాడ ప్రాంత వాసుల ఇళ్ల స్థలాల కోసం అప్పట్లో కేటాయించారని కానీ ఒక్క ఇంటి నిర్మాణం కూడా ఇక్కడ జరగలేదన్నారు.ఈ భూమిని తాజాగా పరిశ్రమల కోసం కేటాయించినట్లయితే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.అయితే విజయవాడ ప్రాంత వాసుల ఇళ్ల స్థలాలకు జక్కంపూడి శివారు ప్రాంతంలో సుమారు 50 ఎకరాలు భూమి కేటాయించి టిడ్కో ఇళ్ల మాదిరిగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టి పేదలకు ఇస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందన్నారు.దీనిపై కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నానని, మంత్రి నారా లోకేష్ కి ఈ సమస్యపై ఇద్దరం కలిసి విజ్ఞప్తి చేద్దామని కోరారు. **ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే పని చేస్తాం :** రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులుగా తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తామని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.కృష్ణా మిల్క్ యూనియన్ బలోపేతం కోసం చైర్మన్ చలసాని ఆంజనేయులు ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నా రు.ఇది రైతు ప్రభుత్వమని,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయని తెలిపారు.మైలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇస్లావత్ ప్రసన్న రాణి, గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ,కెడిఎంపిఎంఎసిఐఎస్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు, జిల్లా పాలకవర్గ సభ్యులు ఊమురు అంజిరెడ్డి అనంతవరం పాల సొసైటీ అధ్యక్షురాలు బొందలపాటి శైలజ, తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులు బొందలపాటి సుధాకర్, విజయ డైరీ కృష్ణ మిల్క్ యూనియన్ మైలవరం క్లస్టర్ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల నుంచి మహాకూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

● జాతీయ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ఇంటిలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బేరి సహస్ర యాదవ్ తన తమ్ముడు భేరి వేదాంశ్ యాదవ్ కు రాఖి కట్టిన సందర్భంగా కుటుంబంలో అందరూ సంతోషాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక సోదరి తన సోదరుడు అన్ని విధాల బాగుండాలని తాను కట్టే రాఖీ తన సోదరునికి రక్షగా ఉండాలని అనుకుంటుంది. సోదర సోదరీమణుల అనుబంధానికి అద్దం వంటిది ఈ రాఖీ పండుగ. ఈ సందర్భంగా తన కుటుంబంలో భేరి మనవరాలు భేరి సహస్ర యాదవ్ భేరి మనువడు చిరంజీవి వేదాంశ్ యాదవ్ కు రాఖీ కట్టిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. మన కుటుంబంలో పండగ సంబరాలు మనల్ని పదింతలు శక్తివంతులుగా మారుస్తాయని అన్నారు. ఈ రాఖీ పండుగ అందరూ జరుపుకోవాలని ఇంటింటా సంబరాలు అంబరాలు దాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జగమ్మ, బేరి అనురాధ యాదవ్, భేరి శ్రీనివాస్ యాదవ్, సంధ్య యాదవ్, భేరి చందు యాదవ్,భేరి సాయికిరణ్ యాదవ్,మిద్దెల దీక్షిత్ యాదవ్, అక్క చెల్లెలు అన్నదమ్ములు ఐక్యమత్యంతో ఉండాలని ఆనందంగా జీవించాలని కోరుకున్నారు మరియు కుటుంబ సభ్యులు అందరూ భారత దేశంలో ఉన్న అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇద్దరు మేధావుల అపూర్వ సమ్మేళనం



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులను ముందుగా అంచనా వేస్తూ ఎలక్ట్రానిక్ రంగంలో డిబేట్ ల ద్వారా తనదైన శైలిని పరిచయం చేసిన టీవీ 5 మూర్తి తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావును కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను )జిల్లా టిడిపి నాయకులు రాయల సుబ్బారావు, విసన్నపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రిబోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు తదితరులు పాల్గొన్న సమయంలో వారు మాట్లాడుతూ అమరావతి ప్రాంత రైతుల సమస్యలపై పోరాటానికి నడుము కట్టిన యోధుడు దేశానికి పోలీసు శాఖ ద్వారా నిజాయితీగల ఆఫీసర్లను అందించిన మహోన్నతుడు కొలికపూడి శ్రీనివాసరావు కావటం మనకి గొప్ప వరమన్నారు. అలాంటి వారిద్దరు కలవడం సంతోషకరమన్నారు.

**ఆ భూమిని సర్వే చేసి పంచాయతి కీ అప్పచెప్పండి..... అర్తమూరు గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్**



**కృత్తివెన్ను,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలంలోని అర్తమూరు పంచాయతీలో సర్వే నంబర్ 574 లో ఉన్న భూమి కీర్తి శేషులు బొర్రా నాగేశ్వరావు అధీనంలో ఉందని గ్రామంలో తనను యిప్పటికి మూడు సార్లు సర్పంచ్, ఎంపీటీసీ లాంటి పదవుల్లో గెలిపించిన గ్రామ ప్రజలకు మినీ పార్క్, ఓపెన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చెయ్యడానికి సదరు భూమిని పంచాయితీకి యివ్వడానికి కుటుంబ సభ్యులను, వారసులను ఒప్పించి గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేశామని. కానీ వేరే వేరే కారణాలు చెప్పి సదరు భూమిని ఆక్రమణ చెయ్యడానికి కొంతమంది సిద్ధంగా ఉన్నట్లు తన దృష్టిలో ఉందని కావున తమరు రి సర్వే చేసి ఆ భూమిని పంచాయతీ అభివృద్ధి కీ అప్పగించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్ సోమవారం మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు అర్జీ యిచ్చారు. అలాగే ఈ భూమిని ఆక్రమణ చెయ్యాలనే ఆలోచన ఉన్న వ్యక్తులు గతంలో కూడా వేరే భూములు ఆక్రమణ చేసారని వాటిని తొలగించి పంచాయతీ కీ అప్పగించేలా అధికారులకు ఆదేశాలు యివ్వాలని బొర్రా రమేష్ జేసీ గీతాంజలి శర్మ ను కోరారు.....

# బెల్టు షాపులు పై మెరుపు దాడి




**కృత్తివెన్ను,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్నారు అనే సమాచారంతో కృత్తివెన్ను ఎస్సై ఏ పైడి బాబు నేతృత్వంలో అతని సిబ్బంది మండలంలో గల వాలంక గ్రామంలో తనిఖీలు నిర్వహించగా 900 రూపాయల విలువచేసే 6 మద్యం సీసాలు( క్వార్టర్ బాటిల్స్) సంబంధిత వ్యక్తి అమ్మకాలు జరుపుతుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ యొక్క ఆదేశాల మేరకు మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని పర్యవేక్షణలో పెడన సిఐ కె నాగేంద్రబాబు ఆధ్వర్యంలో లభించిన అక్రమ మద్యం బాటిల్స్ ను సీజ్ చేయడం జరిగిందని మరియు అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్న సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, త్వరలోనే అతనిని రిమాండ్కు పంపుతామని, కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం

**గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం భోజన శాల నిర్మాణం కు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు... గన్నవరం నియోజకవర్గం బుద్ధవరం గ్రామం దావాజి గూడెం లో ముక్కామల జగదీశ్వరావు జిల్లా పరిషత్ హైస్కూలు నందు దాత మాగంటి మురళీ దంపతుల సహకారంతో రూ.29 లక్షల వ్యయం తో నిర్మించిన భోజన వసతి శాలను సోమవారం గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఆయన స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందని అన్నారు. మనుషుల కన్నా డబ్బు ను ఎక్కువగా ప్రేమిస్తున్న నేటి సమాజం లో విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి రూ.29 లక్షలు ఇచ్చి దాత మాగంటి మురళి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారని చెప్పారు . ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. విదేశాల్లో నేడు అనేక మంది ఆంధ్రులు స్థిరపడ్డారని అలాంటి వారు తాము పుట్టిన నేల కోసం ఎంతో కొంత సహాయం చేస్తే రాష్ట్ర దిశా దశ మారుతుందని వెల్లడించారు . ఈ కార్యక్రమంలో బుద్ధ వరం గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ , డిఎస్పి మురళి , టిడిపి నాయకులు కారంపూడి సాంబశివరావు , గొంది నరేంద్ర , దొరబాబు , గొంది శివ కోటేశ్వరరావు, గూడవల్లి భవాని ప్రసాద్ , శ్రీనివాస్ , కొసరాజు రాము , గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలలో మయూరి శ్యామ్ నేతృత్వంలో విద్యార్థినిల రాఖీ పౌర్ణమి వేడుక




**గూడూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ ) దాతృతమ్ తో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల( మినీ గురుకులం ) నందు రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థునులు అందరూ తోటి పిల్లలతో కలిసి రాఖీలు కట్టుకొని సంతోషం ఉండాలని తెలుపుతూ మిఠాయిలు పంచి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు చెప్పించారు మయూరి శ్యామ్ యాదవ్. అదేవిధంగా మయూరి శ్యామ్ యాదవ్ కు రాఖీలు కట్టి హెడ్మాస్టర్ మేరీ ప్రియత ,ఉపాధ్యాయునులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలు అందరూ ఈ రాఖీ పండగను జరుపుకొంటారన్నారు. అందులో భాగంగానే ఈ మినీ గురుకులం నందు కూడా ఈ రాఖీ పండుగను జరిపి మీరు అందరూ కూడ సంతోషం గా ఉండాలని, అదేవిధంగా భవిష్యత్తులో మీరందరూ బాగా చదువుకొని ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత , నాన్ టీచింగ్ స్టాఫ్ , ఉపాధ్యాయనులు మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

# యోగాసనా ఛాంపియన్ షిప్ సాధించిన విద్యాలయ విద్యార్థిని గాయత్రి దేవి



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ):** ఈనెల 16వ తేదీ శుక్రవారం విజయవాడ -వివేకానంద సెంట్రల్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో విద్యాలయ పబ్లిక్ స్కూల్ 8వ తరగతి విద్యార్థిని లోయ గాయత్రీ దేవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం మరియు ఎనిమిదో తరగతి విద్యార్థిని ఈడే సాయి పూజ శ్రీ ప్రోత్సాహక బహుమతి సాధించిన సోమవారం విద్యాలయ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ చేతుల మీదుగా అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థి చిన్నదాటి నుండి యోగాసనం పట్ల ఆసక్తి కలిగి ఉన్నదని రాష్ట్ర స్థాయిలో ఎక్కడ పోటీలు జరిగిన పాల్గొని వివిధ పథకాలు సాధించడం మాకు ఎంతో గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్ బొప్పన శాంతి, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్ నుండి బాలికలకు పాఠశాలల్లో.. ఆత్మరక్షణ / స్వీయ రక్షణ పై శిక్షణ తప్పనిసరి చేయాలి

**• గుడివాడ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు: హేమంత్ కుమార్ అల్లూరి..**



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** భారతమాతని కొలిచే ఈ దేశంలో ఆడపిల్లలపై రోజు రోజుకి పెరిగి పోతున్నా అత్యాచారాలను, లైంగిక వేధింపులను చూస్తుంటే మనసుకి బాధ కలిగిస్తుంది. జై భారత్ నేషనల్ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇంచార్జి హేమంత్ కుమార్ అల్లూరి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలకు ఎక్కడా రక్షణ లేదని, ప్రతి ఆడపిల్ల దారి తప్పిన మృగాల నుండి తనని తాను రక్షించుకునేలా సంసిద్ధమై ఉండాలని, హైస్కూల్ నుండి బాలికలకు పాఠశాలల్లో ఆత్మరక్షణ/ స్వీయ రక్షణ పై శిక్షణ తప్పనిసరి చేయాలని, పాఠశాల లో ఐదో తరగతి వరకు విద్యార్థులకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్ గురించి నేర్పాలని కోరారు. స్త్రీలు ఆదిశక్తులుగా తయారు అవ్వాలని, మానప్రాణాలకు హాని చేసే రాక్షసుల నుండి తమని తాము రక్షించుకోగలిగేలా ఉండాలని, ఆడబిడ్డలకు మరియు గుడివాడ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలియచేసారు. హేమంత్ మాట్లాడుతూ భారతదేశంలోని న్యాయస్థానాలు ఎక్కువగా "విచారణ యొక్క వ్యతిరేక వ్యవస్థ" అనుసరిస్తాయని, నేరం రుజువు అయ్యేవరకు నిందితుడు నిర్దోషిగా భావిస్తారు మరియు సహేతుకమైన సందేహానికి మించి నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత ప్రాసిక్యూషన్ పై ఉంటుందని, దీనివల్ల అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో కూడా బలమైన చట్టాలు వచ్చిన దోషులకు శిక్ష పడటంలో కాలయాపన జరుగుతుందని అన్నారు. సాంకేతికత చాలా అభివృద్ధి చెందిన మరియు ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించడం ఇప్పుడంత కష్టం కాదు. ఈ పరిస్థితుల్లో నేరస్థలం వద్ద నమూనాల ద్వారా ప్రాథమిక సాక్ష్యం సేకరించి, బలమైన సాక్ష్యాధారాలు ఉంటే, ఇంక్విజిటోరియల్ పద్ధతిలో తీర్పు వెలువరిచే బాధితురాలికి న్యాయం త్వరగానే జరిగే అవకాశం ఉంటుందని, రేప్ కేసుల లాంటి దారుణమైన నేరాలను సత్వర, బలమైన ఆధారాలు ఉన్నచో ఇంక్విజిటోరియల్ పద్ధతిలో తీర్పులు ఉండేలా చూడాలని, బలమైన చట్టాలు మత్రమే కాదు దోషులపై కఠిన చర్యలు తీసుకోగలిగే బలమైన వ్యవస్థ తయారు అవ్వాలని హేమంత్ కోరారు.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాల లో కమ్యూనికేషన్.. స్కిల్స్.. లమీద గెస్ట్ లెక్చర్..



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.బి.ఎ. విభాగంలో కమ్యూనికేషన్ స్కిల్స్ మీద గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. దీనికి రిసోర్స్ పర్సుగా స్థానిక కాకినాడ ఫీడ్స్ కంపెనీ హెచ్.ఆర్. మేనేజర్ టి. రామకృష్ణ విచ్చేసారు. వీరు మాట్లాడుతూ అన్ని రంగాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యత చాలా ముఖ్యమైనదని, వారంలో ఒక్కరోజు విద్యార్థినీ, విద్యార్థులు ఒక ముఖ్యమైన అంశం తీసుకొని దాని గురించి చర్చించాలని దాని వలన కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పడతాయని పేర్కొన్నారు. అదే విధముగా విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో కూడా కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ యల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రెటరీ శ్రీ కె.ఎస్. అప్పారావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 21న జరగబోవు భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**• ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి..**



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఆగష్టు ఒకటో తారీకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 21 బుధవారం జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ దారం ఉపేంద్ర, అధ్యక్షులు కర్ర గాబ్రియేల్, గౌరవాధ్యక్షులు పొంగులేటి జయరాజు లు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే బుధవారం భారత్ బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ లో స్కూళ్లు, కాలేజీలు, వ్యాపార సంస్థలు, బ్యాంకులు, దుకాణాలు, హోటళ్లు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ దారం కరుణాకర్, ప్రధాన కార్యదర్శి చింతా నాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి గూడపాటి శ్రీకాంత్, కో-కన్వీనర్ బుంగా జాన్, ఉపాధ్యక్షుడు కే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం..




**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** సోమవారం గుడివాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎం.పి.పి శ్రీమతి గద్దె పుష్ప రాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వివిధ శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించి.. మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యల పై ప్రజా ప్రతినిధుల సమక్షంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ, ఎంపిడిఓ కుమారి వెంకట రమణ, గుడివాడ మండలంలోని ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, వివిధ మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలి

**• గుడివాడ పోస్టల్ సూపరిండెంట్ చల్లా అప్పారావు..**




**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్, (పోస్ట్ ఆఫీస్) మరియు బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ వారి సంయుక్త పాలసీ అయినటువంటి గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ ద్వారా రూ॥ 396/- ప్రీమియం చెల్లించిన కొద్దిరోజులకే యాక్సిడెంట్ ద్వారా పాక్షిక అంగవైకల్యం కలిగినటువంటి శ్రీ షణ్ముఖ గుప్త కి సోమవారం 6,50,000 (ఆరు లక్షల 50 వేల రూపాయలు) క్లెయిమ్ గుడివాడ పోస్టల్ సూపరిండెంట్ శ్రీ చల్లా అప్పారావు గారి చేతుల మీదుగా అందించటం జరిగింది. ఇటువంటి అద్భుతమైన పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని గుడివాడ డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇండియా పోస్ట్ పేమెంట్ పేమెంట్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీ పి. గణేష్ గారు, మేనేజర్ శ్రీ బి. కిషోర్ గారు మరియు ఇతర పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ లో రాము విజయం.. తెలుగు జాతిని గెలిపించడమే: తెలుగు సంఘాలు

**• గుడివాడ అభివృద్ధికి ఎన్నారైలు సహకరించాలి: ఎమ్మెల్యే రాము • గుడివాడే కాదు విశ్వమంతా.. ఎమ్మెల్యే రాము విజయానికి హారతులు.. అమెరికా పర్యటనలో ఎమ్మెల్యే రాముకు అపూర్వ స్వాగతం పలికిన తెలుగు సంఘాలు.. టిడిపి జెండాలతో 100 కార్లతో అమెరికా వీధుల్లో విజయోత్సవ ర్యాలీ..**





**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కుటుంబ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఎన్నారైలు ఘన స్వాగతం పలికారు. అట్లాంటా ఎయిర్పోర్టులో దిగిన వెంటనే తానా మరియు తెలుగు అసోసియేషన్ సభ్యులు ఆలింగనం చేసుకుంటూ ఎమ్మెల్యే రామును అభినందించారు. అనంతరం డౌన్ టౌన్ పార్క్ నుంచి అలెగ్జాండర్ డ్రైవ్ అల్ఫారేటా వరకు జై వెనిగండ్ల రాము నినాదాలతో, టిడిపి జెండాలతో అమెరికా వీధుల్లో ఎన్నారైలు 100 కార్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తానా మరియు తెలుగు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో పాల్గొనేందుకు వచ్చిన రాముకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ, పూల మాలలు, జ్ఞాపికలతో అభినందనలు తెలిపారు. అనంతరం ఎన్నారైలు ఏర్పాటుచేసిన విజయోత్సవ కేక్ ను రాము కట్ చేశారు. అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న, సర్వ సుఖాలు వదులుకొని మండుటెండలను సైతం లెక్కచేయకుండా గుడివాడ అభివృద్ధి కోసం పోరాడి గెలుపొందిన రాము విజయాన్ని ఎంత కీర్తించిన తక్కువేనని సమావేశంలో పాల్గొన్న తానా పెద్దలు కొనియాడారు. మంచి లక్ష్యంతో రాము సాధించిన విజయం తమకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని.... గుడివాడ అభివృద్ధికి భవిష్యత్తులో రాము చేసే కార్యక్రమాల్లో తాము కూడా భాగస్వామ్యం అవుతామని ఈ సందర్భంగా తెలుగు అసోసియేషన్ పెద్దలు హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టేలా గుడివాడ ప్రజల ఆశీస్సులతో రికార్డు స్థాయి విజయం సాధించడం తనకు సంతోషంగ ఉందని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. ఇప్పటి నుంచే తనపై అస్సలు బాధ్యత మొదలైందని.... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. కోలాహలంగా జరిగిన రాము అభినందన కార్యక్రమంలో తానా, తెలుగు అసోసియేషన్ సంఘాల పెద్దలు, గుడివాడ, ఉమ్మడి కృష్ణాజిల్లాల ప్రాంతాలకు చెందిన పలు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# సాహిత్యం, ఉద్యోగం రెండు కళ్ళుగా.. "తీయని బంధం" గ్రంథసమీక్ష లో వక్త ఎం వి.జి ఆంజనేయులు



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో తాను పని చేసిన బ్యాంక్ తో రచయిత వసుధ బసవేశ్వర రావు తీయని బంధాన్ని పెనవేసుకున్నారని అంగలూరు డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.జి ఆంజనేయులు పేర్కొన్నారు. వసుధ ఉద్యోగ జీవితం ఆదర్శం, సందేశాత్మకం మార్గదర్శకమన్నారు.. తొలుత ఆంధ్రా బ్యాంక్, ఆపైన యూనియన్ బ్యాంక్ లలో సుదీర్ఘ కాలం ఉద్యోగించి విరమణ చేసే వేళ తన అనుభవాలు అనుభూతులు మేళవించి వసుధ రాసిన తీయని బంధం గ్రంథాన్ని ఆదివారం స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వేదికగా ఆయన సమీక్షించారు. భారతీ సమితి ఏర్పాటుచేసిన ఈ గ్రంథ సమీక్ష కార్యక్రమంలో ఆయన గ్రంథాన్ని సమీక్షిస్తూ వసుధ ఉద్యోగ సేవలను కొనియాడారు.. పుస్తక రచనలో నిజాయతీని , నిబద్ధతను కనబరచారన్నారు.. భారతీసమితి అధ్యక్షుడు డి.ఆర్.బి ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాను చేసిన ఉద్యోగానికి న్యాయం చేస్తూ ఆ అనుభవాలను గ్రంథస్థం చేయడం అపూర్వమన్నారు. రచయిత వసుధ మాట్లాడుతూ ఉద్యోగ జీవితపు అనుభవాలను అనుభూతులను వివరిస్తూ ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన ఉన్నతాధికారులూ, సహోద్యోగులూ, ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు. సభలో శతాధిక శతక కర్త హెచ్ ఆర్ చంద్రం, విశ్రాంత గ్రంథాలయ అధికారి ఆనంద మోహన్ బోస్, ఆవిర్నేని వెంకటేశ్వర రావు, కె.వి.కామర్స్ అధినేత కొమ్ము వెంకటేశ్వర్లు, నవ్వుల పొదరిల్లు నిర్వాహకుడు ఎమ్ ఎస్ వి సత్యనారాయణ బాబు, "వ్యాఖ్యాన రత్న" వంశీ, నాటక కళాకారులు పి వి. సత్యనారాయణ, మల్లిక్, కెమిశెట్టి నాగేశ్వరరావు, నూలు సాంబశివరావు, కవులు మాల్యాద్రి, మరియా పీటర్, చింతా రామచంద్ర విశ్రాంత ఉపాధ్యాయులు వల్లబాపురపు కృష్ణ కిషోర్, బ్రహ్మంగారి దేవస్థాన ప్రతినిధులు గాయకుడు శనగ పాటి నాగేశ్వర రావు, పామర్తి రాజారావు లు పాల్గొన్నారు. తొలుత సమితి ప్రధాన కార్యదర్శి మోకా మాధవ రావు స్వాగతిస్తూ సమితి ఆశయాలను, వసుధ సాహితీ సేవలను పరిచయం చేసారు. చివరగా రచయితను, సమీక్షకులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# దళితవాడల్లో అభివృద్ధి పనులు చేపట్టండి

**• మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఎస్సీ కాలనీ వాసులు**



**ఎమ్మిగనూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు పట్టణంలో. మునిసిపల్ 6,7,8,9,10,12 వార్డులలో ఎస్సీ కాలనీ విస్తరించి ఉంది.గత పది సంవత్సరాలుగా దళిత వాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎస్సీ కాలనీ నివాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి సోమవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎం.బి.చర్చి నుండి ఖబర్ స్థాన్ వరకు గత కొన్నేళ్లుగాపెండింగ్ లో ఉన్న రోడ్డు ను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఎస్సీ స్మశాన వాటిక రోడ్డు తో పాటు కూలిపోయిన ప్రహరీ గోడను నిర్మించి, లోపల అంతర్గత రోడ్లు వేసి ఇరువైపులా మొక్కలు నాటి శవాల ఖననం అనంతరం శుభ్రం చేసుకునేందుకు మంచినీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కలుగొట్ల రోడ్డులోని దళితుల ఆశాజ్యోతి,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీకి ముఖద్వారం (ఆర్చి) నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెం.718 తేది:15.02.2020 మేరకు రూ.5 లక్షలు మంజూరుకు ఆమోదం అయినప్పటికీ ఇంత వరకు పనులు ప్రారంభించలేదని ఇందుకు వెంటనే ఆర్చి పనులు చేపట్టాలని విన్నవించారు. ఎస్సీ కాలనీ యువతకు ఉపయోగపడేలా వ్యాయామశాల,డా.బి.ఆర్.అంబేద్కర్ పేరుతో..గ్రంధాలయం ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎస్సీ.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో... ఎస్సీ కాలనీకి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేలా..5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన "ఓవర్ హెడ్ ట్యాంకు" నిర్మాణం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా"అర్బన్ హెల్త్ సెంటర్"ను నిర్మించాలని తెలిపారు. ఎం.బి.చర్చి వెనుక భాగంలో ఎస్సీలకు కేటాయించిన "కమ్యూనిటీ హాల్" ను గత ప్రభుత్వం వార్డు సచివాలయాలకు కేటాయించిందని వాటిని వేరొక చోటకు మార్చి ఎస్సీలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దళితవాడలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలను గుర్తించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి దళితవాడలను ప్రగతి పథంలో నడిపించాలని కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో.. కదిరికోట ఆదెన్న, కదిరికోట వెస్లీ సునీల్, అడ్వకేట్ సూరిపోగు ఆనంద్, పెనుబడి ఇమ్మానుయెల్, గిరిపోగు ఆనంద్ చైతన్య మాదిగ,యస్.రాజు, కె.ప్రసాద్, డి.సంజీవ్, సమాల ఆంథోనీ, సూమాల రాజు, రోజా ఆర్ఫ్ ఉసేని,కదిరికోట రంగన్న, కంపాడు హరి, కదిరికోట అశోక్ ఆర్ఫ్, విద్యా కమిటి ఆనంద్, ఆల్వాల ప్రసాద్, బంగారప్ప,ఆ నేగాళ్ళ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి సి ఈ లో ఘనంగా బి.టెక్ లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే



**తిరుపతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక కారకంబాడి రోడ్ లో వున్న శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో నూతన సంవత్సరం 2024-25 బి. టెక్ లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. తారకేశ్వర్, ఇంజనీరింగ్ సైన్స్ డీన్ డాక్టర్ అజాద్ , సి ఎస్ ఈ అండ్ ఐ టి డీన్ డాక్టర్ ప్రేమ్ కుమార్, అక్కడమిక్స్ డీన్ డాక్టర్ ఓ ఈశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజవనులతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ డా.ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మా కొత్త విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. మీ-రు ఇక్కడికి చేరుకోవడానికి చాలా కష్టపడ్డారన్నారు. మీరు వృద్ధి, అభ్యాసం మరియు ఆవిష్కరణల యొక్క పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారన్నారు. ఎస్. వి. సి. ఈ కేవలం ఒక సంస్థ కాదు ఇది కలలు పెంపొందించే ప్రదేశం, ప్రతిభను మెరుగుపరుస్తుంది మరియు భవిష్యత్తులు రూపొందించబడతాయిరన్నారు. మీ అకాడెమిక్ ప్రయాణంలో ప్రొఫెసర్‌ల కీలక పాత్ర పోషిస్తారు కాబట్టి మీ ప్రొఫెసర్‌లతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవాలని ఆయన తెలిపారు. చివరగా, మీరు అకడమిక్ కెరీర్‌ను గడుపుతున్నప్పుడు, విజయం కేవలం గ్రేడ్‌లు లేదా విజయాల ద్వారా మాత్రమే కొలవబడదని గుర్తుంచుకోవాలన్నారు. ఇది మీరు కలిగి ఉన్న విలువలు, సమాజంపై మీరు చేసే ప్రభావం మరియు మీరు అభివృద్ధి చేసే పాత్ర గురించి కూడా చెప్పవచ్చు. కరుణతో ఉండండి, ఆసక్తిగా ఉండండి మరియు మీరు ఎంచుకున్న రంగాలలో నాయకులుగా ఉండండి అని సూచించారు.మా అధ్యాపకులు మీకు మార్గనిర్దేశం చేయడానికి మరియు మార్గదర్శకత్వం చేయడానికి ఇక్కడ ఉన్నారని, వారు వారి సంబంధిత రంగాలలో నిపుణులు, పరిశోధన పట్ల వారి అభిరుచి మీకు స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ వారిచే ఉచిత ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ..



**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు కొనకళ్ళ వెంకటేశ్వరమ్మ జ్ఞాపకార్థం భర్త / కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య ఆధ్వర్యంలో ఎజికె స్కూల్, గుడివాడ లో విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాసులు ఉచితంగా మా ట్రస్టు ద్వారా ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎజికెస్కూల్ హెచ్.ఎం పి ఎల్ నరసామాంబ గారు, స్వామి రామ్మోహన్రావు, చంద్రశేఖర్, ఉమా శంకర్, తిరుపతయ్య, ఆర్టీసీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పిల్లలకు మున్సిపల్ స్కూల్లో చదువుతున్నామని బాధపడవద్దని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబం బజారు లైట్ల కింద చదువుకొని రాష్ట్రపతి శాస్త్రవేత్త అయినారు.. అలాగే మీరు కూడా మంచి అభివృద్ధిలోకి రావాలనీ హితవు పలికారు.

# మినిస్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంపీడీవో



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విధులు నిర్వహించి ఎన్నికల విధులలో భాగంగా పలనాడు జిల్లా దాచేపల్లి మండలంలో ఎన్నికల విధులతో పాటు పెన్షన్ పంపిణీ తదితరాలు సంపూర్ణంగా అందించినందుకు అవార్డు అందుకున్నట్లు ఎంపీడీవో వెంకటరమణ చెప్పారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉత్తమ ఎండిఓ ప్రశంసా పత్రం తో పాటు ప్రత్యేకంగా అభినందించినట్లు ఆమె తెలియజేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కెనరా విద్యా జ్యోతి ఉపకార వేతనాలు అందజేత



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పేద విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కెనరా విద్యా జ్యోతి స్కాలర్షిప్ లను కెనరా బ్యాంక్ మేనేజర్ వినయదీప్, అసిస్టెంట్ మేనేజర్ ఆశిష్ కుమార్ తదితరులు అందించారు. హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించే లక్ష్యంగా కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో పలు తరగతుల హైస్కూల్ విద్యార్థులకు 24 వేల రూపాయలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన ఎస్పీ సతీష్ కుమార్ కు ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం సన్మానం



**గుంటూరు, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ను ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం తరపున స్టేట్ జనరల్ సెక్రటరీ కాళహస్తి సత్యనారా యణ, అడిషనల్ ఎస్పీ రిటైర్డ్, కె.వి.నారాయణ డిఎస్పీ రిటైర్డ్, కోశాధికారి, బివి సుబ్బారెడ్డి డీఎస్పీ రిటైర్డ్, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సిబ్బందిలో సోదర భావం పెంపొందాలన్న ఉద్దేశంతో ఎస్పీ చేత కేక్ కటింగ్ చేయించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘ కార్యకలాపాలను ఎస్పీ సతీష్ కుమార్ కు వివరించారు. రిటైర్డ్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం పై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. భవిష్య త్తులో రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలను అవసరమైన చోట వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే , పోలీసు స్పోర్ట్స్ , పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ పోలీసు ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి కు ఘనంగా స్వాగతం పలికిన నరసింహ యాదవ్



**తిరుపతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** శ్రీ సిటీలోని పలు పరిశ్రమల ప్రారంభోత్సవం , శంకుస్థాపనకు వెళ్లేందుకు రేణిగుంట విమానాశ్రయముకు సోమవారం మధ్యాహ్నం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు ను నరసింహ యాదవ్ దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూల బొకే అందించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సిటీలోని పలు పరిశ్రమల ప్రారంభోత్సవం , శంకుస్థాపన లు చేయడానికి తిరుపతి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లారు.


**IN THE COURT OF THE XIII th ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA**

MVOP : 231/2021

Between :

కొడాలి హరిత మరియు ఇతరులు

------ పిటీషనర్లు

పాతం శ్రీకాంత్ మరియు ఇతరులు

------ రెస్పాండెంట్లు

**R1,** పాతం శ్రీకాంత్ S/o శ్రీనివాసరావు కారు డ్రైవరు R/o 28-92, పుట్ట రోడ్డు, యనమలకుదురు గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా

పై నెంబరు గల పిటీషను 1వ పిటీషనరు గారి భర్త గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా, సదరు మరణం పై నష్ట పరిహారం కోరుతూ దాఖలు చేయగా సదరు 1వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.22-08-2024 ఉ॥ 10.30ని॥ వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని ది.22-08-2024 ఉ॥ 10.30 హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకునవలెను. లేని పరోక్షంగా తీర్మానింపబడును.

(BY ORDER OF COURT)

ఇట్లు

**టి.వి. నవకుమార్**

**ఐ.మురళీ కృష్ణధర్**

న్యాయవాదులు, విజయవాడ

సెల్ నెం : 9246474096


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188